Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక




సంపుటి : 26 | సంచిక : 162 | హైదరాబాద్ | మంగళవారం 05 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# రేవంత్ పాలనలో నేరాల్లో రాష్ట్రం నంబర్ వన్



సీఎం ప్రైవేట్ ఆర్మీగా పోలీసులు

పట్టపగలు చోరీ, కాల్పులు జరిగితే పోలీసులు, ప్రభుత్వం ఏం చేస్తున్నాయి?

బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులతో పైశాచితక ఆనందం

వేధింపు రాజకీయాలు మానకుంటే గుణపాఠం తప్పదు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కరీంనగర్‌లో దొంగల కాల్పుల్లో గాయపడ్డ వారికి పరామర్శ

**మే 04 (ప్రజాతీర్పు)**

రేవంత్‌రెడ్డి పాలనలో నేరాల్లో రా ష్ట్రం నంబర్ వన్‌గా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సీఎం ప్రైవేట్ ఆర్మీగా పోలీసులు పనిచేస్తున్నారని, పట్టపగలు దుండగులు కాల్పులు జరిపి చోరీకి పాల్పడితే పోలీసులు, ప్రభుత్వం ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. కరీంనగర్‌లో ఆదివారం దొంగల కాల్పుల్లో గాయపడ్డ వారిని సోమవారం కేటీఆర్ పరామర్శించారు. చోరీ జరిగిన పీఎంజే జ్యువెలరీ షాపును పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతలు అడుగంటి, నేరాల్లో బీహార్, యూపీతో పోటీపడే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పట్టపగలే దుండ గలులు దుకాణంలోకి ప్రవేశించి కాల్పులు జరిపి, చోరీ చేస్తే

- మిగతా 2వ పేజీలో



## తొలిరోజు ఎప్‌సెట్ అగ్రికల్చర్‌కు 92.90% హాజరు

### 12న రెస్పాన్స్ షీట్లు, ప్రాథమిక కీ

**మే 04 (ప్రజాతీర్పు)**

రాష్ట్రంలో ఎప్‌సెట్ అగ్రికల్చర్–ఫార్మసీ విభాగం పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం, మధ్యాహ్నం జరిగిన రెండు విడతల్లో మొత్తం 60,586 మందికి గాను 56,287 మంది (92.90%) హాజరయ్యారు. జేఎన్‌టీయూహెచ్‌లో ఉదయం ప్రశ్నపత్రాల కోడ్‌ను నిర్ణయించే కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ వైస్‌ఛాన్సలర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, విద్యామండలి

- మిగతా 2వ పేజీలో



## జంగిల్‌రాజ్‌కు చరమగీతం

బెంగాల్ ప్రజలు మార్పు కోరుకున్నారు

బీజేపీకి ఘన విజయం కట్టబెట్టారు

శ్యామప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి..

పార్టీకి ఇది చారిత్రాత్మక రోజు

కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకేకు మహిళలు గుణపాఠం చెప్పారు..: మోదీ

న్యూఢిల్లీ, మే 4: బంగాల్‌లో మమతా బెనర్జీ మహా జంగిల్‌రాజ్‌కు చరమగీతం పాడామని, బీజేపీకి ఈ ఎన్నికల ఫలితాలు చారిత్రాత్మకమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. బంగాల్ ప్రజలకు నిజమైన భరోసా దొరికిన రోజు

- మిగతా 2వ పేజీలో





## బెంగాల్‌లో భాజపా ప్రభంజనం | తమిళనాట దళపతి సంచలనం

### మమత కోటను బద్దలు కొట్టిన మోదీ, షా ద్వయం

బెంగాల్‌లో భారీ మెజారిటీ సాధించిన కమలదళం

15 ఏళ్ల తృణమూల్ అధికారానికి తెర

ద్రవిడపార్టీలను మట్టికరిపించిన టీవీకే

తమిళనాడులో అతి పెద్ద పార్టీగా అవతరణ

మమత, స్టాలిన్ ఓటమి

గెలిచి పరువు దక్కించుకున్న విజయన్

**కీలకమైన పశ్చిమ బెంగాల్‌ను భాజపా భారీ మెజారిటీతో కైవసం చేసుకుంది. 15 ఏళ్లుగా అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. తమిళనాడులో కొత్తగా పుట్టిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) అనూహ్యంగా అతి పెద్ద పార్టీగా అవతరించి అధికారం దిశగా అడుగులేసింది. ఇక కేరళలో ఆనవాయితీని పునరుద్ధరిస్తూ అధికార మార్పిడి జరిగింది. యూడీఎఫ్ జయకేతనం ఎగురవేసింది.**

**మే 04 (ప్రజాతీర్పు)**

దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలొచ్చాయి. కీలకమైన పశ్చిమ బెంగాల్‌ను భాజపా భారీ మెజారిటీతో కైవసం చేసుకుంది. 15 ఏళ్లుగా అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. తమిళనాడులో కొత్తగా పుట్టిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) అనూహ్యంగా అతి పెద్ద పార్టీగా అవతరించి అధికారం దిశగా అడుగులేసింది. ఇక కేరళలో ఆనవాయితీని పునరుద్ధరిస్తూ అధికార మార్పిడి జరిగింది. యూడీఎఫ్ జయకేతనం ఎగురవేసింది. అస్సాంలో హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలో ఎన్నికలకు వెళ్లిన భాజపా ఐదింట నాలుగొంతుల మెజారిటీ సాధించింది. పుదుచ్చేరిలో రంగసామి నేతృత్వంలోని ఏఐఎన్ఆర్‌సీ అధికారం నిలబెట్టుకుంది. ఇద్దరు ముఖ్యమంత్రులు స్టాలిన్, మమతా బెనర్జీ తాము పోటీ చేసిన స్థానాల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఆయా రాష్ట్రాల్లో పలువురు మంత్రులు మట్టికరిచారు. పశ్చిమ బెంగాల్‌లో భాజపా విజయం

- మిగతా 2వ పేజీలో



## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

వర్షాలపై అప్రమత్తంగా ఉందాం

ఇప్పటికి 14.40 లక్షల టన్నులు సేకరించాం: మంత్రి ఉత్తమ్

**మే 04 (ప్రజాతీర్పు)**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 8,575 కేంద్రాల్లో 1.84 లక్షల మంది

- మిగతా 2వ పేజీలో



## మూడంచెల ప్రణాళిక

యుద్ధం ముగింపునకు 14 పాయింట్లతో అమెరికాకు సమర్పించిన ఇరాన్

దిగ్బంధనం ఎత్తివేయడం, హర్మూజ్‌ను తెరవడం తొలి దశలోనే..

అంగీకరించలేనివి అడుగుతున్నారన్న ట్రంప్

దుబాయ్: పశ్చిమాసియాలో యుద్ధం ముగింపు దిశగా దౌత్య ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా అమెరికాకు పాకిస్థాన్‌ద్వారా ఇరాన్ ఓ నూతన ప్రణాళికను సమర్పించింది. ఇది సజావుగా అమలైతే 30 రోజుల్లో యుద్ధం ముగుస్తుంది. 14 పాయింట్ల ఈ ప్రణాళికలో మొత్తం మూడంచెలు ఉంటాయి. తొలి అంచెలో– హర్మూజ్ జలసంధిని క్రమంగా తెరుస్తారు. ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనాన్ని అమెరికా ఎత్తివేస్తుంది. అదే సమయంలో సముద్రంలో మందుపాతరల తొలగింపు ప్రక్రియ టెహ్రాన్ నేతృత్వంలో జరుగుతుంది. రెండో అంచెలో– నిర్దిష్ట కాల పరిమితి తర్వాత యురేనియం శుద్ధిని (3.6% వరకే) ఇరాన్ తిరిగి ప్రారంభిస్తుంది. అది

- మిగతా 2వ పేజీలో



## తెలంగాణలోనూ మాదే అధికారం

బెంగాల్ తీర్పు చరిత్రాత్మకం: రాంచందర్‌రావు

రాష్ట్రంలో బీజేపీకి సానుకూల ప్రభావం: కిషన్‌రెడ్డి

విభజనవాదులకు గుణపాఠం: బండి సంజయ్

మోదీ నాయకత్వాన్ని బెంగాల్ ఆహ్వానించింది: ఈటల

తెలంగాణలో అధికారమే లక్ష్యంగా మోదీ సభ: అరవింద్

-2లో



-2లో

## కరెంట్ అక్రమాలపై సీబీఐ!

### జస్టిస్ లోకూర్ కమిషన్ నివేదిక ఆధారంగా విచారణ

మంత్రివర్గ భేటీలో కీలక నిర్ణయం.. మీడియాకు వివరాలు వెల్లడించిన పొంగులేటి

ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం,

యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్లపై నివేదిక సీబీఐకి అప్పగించాలని తీర్మానం

భూముల మార్కెట్ ధరలు,రిజిస్ట్రేషన్ చార్జీల పెంపునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

26వ తేదీలోగా కొత్త ధరలు,చార్జీలు ఖరారు చేయాలని ఆదేశం

# మూడంచెల ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

తమ గడ్డపై అణు మౌలిక వసతుల ధ్వంసానికి అంగీకరించదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేయకూడదు. టెహ్రాన్ దాడులకు దిగకూడదు. జప్తు చేసిన టెహ్రాన్ ఆస్తులను విడుదల చేయాలి. చివరిదైన మూడో అంచెలో-పొరుగున ఉన్న అరబ్ దేశాలతో టెహ్రాన్ వ్యూహాత్మక చర్చలు జరుపుతుంది. పశ్చిమాసియా ప్రాంతీయ భద్రతకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడంపై దృష్టి పెడతారు. భవిష్యత్తులో మళ్లీ దాడులకు దిగబోమని ఇరాన్‌కు అమెరికా హామీ ఇవ్వడం వంటి అంశాలూ కొత్త ప్రణాళికలో ఉన్నాయి. వాషింగ్టన్ ప్రతిపాదించిన 9 పాయింట్ల ప్రణాళికకు ప్రతిగా టెహ్రాన్ దీన్ని రూపొందించింది.

### భారీ ట్యాంకర్‌పై దాడి

హర్మూజ్ సమీపంలో ఓ భారీ ట్యాంకర్‌పై ఆదివారం చిన్న బోట్లు దాడి చేశాయని బ్రిటన్ సైన్యానికి చెందిన యునైటెడ్ కింగ్డమ్ మారిటైం ట్రేడ్ ఆపరేషన్స్ సెంటర్ తెలిపింది. సిరిక్ (ఇరాన్) తీరంలో ఈ ఘటన చోటుచేసుకుందని వెల్లడించింది. అయితే ట్యాంకర్‌లోని సిబ్బంది అంతా సురక్షితంగానే ఉన్నారని పేర్కొంది. దాడి ఎవరు చేశారనేది తెలియరాలేదు.

### వేరే నౌకలు వెళ్లొచ్చు: ఇరాన్

హర్మూజ్‌పై తమ నియంత్రణ కొనసాగుతోందని ఇరాన్ అధికారులు పునరుద్ఘాటించారు. అమెరికా, ఇజ్రాయెల్‌లకు చెందినవి మినహా ఇతర దేశాల నౌకలు తమకు టోల్ చెల్లించి.. ఈ జలసంధిలో ప్రయాణించొచ్చని పేర్కొన్నారు. హర్మూజ్‌లో టోల్ వసూళ్లతో ఇరాన్ ఇప్పటివరకూ 13 లక్షల డాలర్ల కంటే తక్కువే సంపాదించిందని, చమురు ద్వారా దానికి వచ్చే రోజువారీ ఆదాయంతో పోలిస్తే అది చాలా తక్కువని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఎద్దేవా చేశారు. ఇరాన్ కరెన్సీ విలువ మరింత పతనమైంది. మారకపు విలువ ఒక డాలరుకు 18.40 లక్షల రియాళ్లుగా ఆదివారం నమోదైంది. భారత్‌కు 46,313 టన్నుల ద్రవీకృత పెట్రోలియం వాయువును (ఎల్పీజీ) మోసుకొస్తున్న ఓ ట్యాంకర్ శనివారం హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. మార్షల్ ఐలాండ్స్ పతాకంతో ఉన్న ఈ ట్యాంకర్ పేరు 'ఎంటీ సర్వ్ శక్తి'. ఇది ఈ నెల 13న విశాఖపట్నం తీరానికి చేరుకోనుంది.

### ఇరాన్ ఇంకా మూల్యం చెల్లించుకోలేదు: ట్రంప్

ఇరాన్ తాజా ప్రణాళికపై ఇప్పటికీ తాను సంతృప్తిగా లేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. తాను అంగీకరించలేనివి ఆ దేశ నేతలు అడుగుతుండటమే అందుకు కారణమని చెప్పారు. '47 ఏళ్లుగా మానవాళికి, ప్రపంచానికి కలుగజేసిన నష్టానికి సరిపడా మూల్యాన్ని ఇంకా ఇరాన్ చెల్లించుకోలేదు' అని వ్యాఖ్యానించారు. అయితే ఇరాన్‌పై భారీస్థాయి దాడులు చేపట్టకుండా ఉండేందుకే తాను మొగ్గుచూపుతానని విలేకర్లతో మాట్లాడుతూ తెలిపారు.

## తెలంగాణలోనూ

# మాదే అధికారం

### బెంగాల్ తీర్పు చరిత్రాత్మకం: రాంచందర్‌రావు

### రాష్ట్రంలో బీజేపికి సానుకూల ప్రభావం: కిషన్‌రెడ్డి

### విభజనవాదులకు గుణపాఠం: బండి సంజయ్

### మోదీ నాయకత్వాన్ని బెంగాల్ ఆహ్వానించింది: ఈటల

### తెలంగాణలో అధికారమే లక్ష్యంగా మోదీ సభ: అరవింద్

మే 04 (ప్రజాతీర్పు)

బెంగాల్ ఓటర్లు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని.. దేశంలో విభజన రాజకీయాలు చేసిన డీఎంకేకు సైతం తమిళ ఓటర్లు బుద్ధి చెప్పారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలోనూ బీజేపీనే అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నందుకు కాంగ్రెస్‌కు, ఇండి కూటమికి మహిళలు గుణపాఠం చెప్పారని అన్నారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు ముస్లిం మహిళలు, యువకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. బెంగాల్‌లో టీఎంసీ పదిహేనేళ్లుగా రాజకీయ హింసను ప్రేరేపించిందని ఆరోపించారు. ఇప్పుడు అక్కడి ప్రజలు ఆ పార్టీకి చెంపపెట్టులాంటి తీర్పునిచ్చారని పేర్కొన్నారు. బీజేపీ ఏ మతానికీ, ఏ వర్గానికీ వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. బెంగాల్ విజయం స్ఫూర్తి తో తెలంగాణలోనూ ప్రధాని మోదీ నేతృత్వంలో అందరం కలిసికట్టుగా బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో బీజేపీకి సానుకూల ప్రభావం చూపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఢిల్లీలోని కిషన్‌రెడ్డి నివాసంలో విజయోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణతో కలిసి ఆయన మాట్లాడుతూ.. గత 15 ఏళ్లలో తృణమూల్ ప్రభుత్వం బెంగాల్‌ను అస్తవ్యస్థం చేసిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగం పెరిగిందని, సీఎంగా రేవంత్ పగ్గాలు చేపట్టాక కూడా ఈ పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదని ఆయన విమర్శించారు. ఉత్తరాది, దక్షిణాది అని పదేపదే మాట్లాడుతూ దేశాన్ని విభజించాలని కుట్రలు చేసిన వాళ్లకు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు తగిన గుణపాఠం చెప్పాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. దక్షిణాదికి అన్యాయం జరుగుతోందంటూ గగ్గోలు పెట్టిన తమిళనాడు సీఎం స్టాలిన్‌తోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కార్యకర్తల పోరాటాలు, త్యాగాలవల్లే బెంగాల్‌లో అధికారం దక్కిందన్నారు.

### తెలంగాణలో పెనుమార్పు: లక్ష్మణ్

తెలంగాణ రాజకీయాల్లో పెనుమార్పు సంభవించబోతోందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాక్షస పాలన నుంచి విముక్తి కలిగిందంటూ బెంగాల్ ప్రజలు సంబురాలు చేసుకుంటున్నారన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వాన్ని, అభివృద్ధి మంత్రాన్ని బెంగాల్ ప్రజలు మనస్ఫూర్తిగా ఆహ్వానించారని చెప్పారు. ఇక 2028లో తెలంగాణలోనూ తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ఇదే లక్ష్యంతో హైదరాబాద్‌లో ఈనెల 10న ప్రధాని మోదీ బహిరరంగ సభ నిర్వహిస్తున్నామని ఎంపీ అరవింద్ హన్మకొండలో తెలిపారు. బెంగాల్‌లాగే తెలంగాణలోనూ తమ పార్టీ అధికారంలోకి వస్తుందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు.

## తొలిరోజు ఎప్‌సెట్ అగ్రికల్చర్‌కు

# 92.90% హాజరు

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పరీక్ష పూర్తికాగానే కంప్యూటర్‌పై మార్కులు కనిపించే విధంగా ఈసారి అధికారులు వినూత్న సంస్కరణకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. దీంతో విద్యార్థులు తమకు ఎన్ని మార్కులు వచ్చాయో ఆసక్తిగా చూసుకున్నారు. అగ్రికల్చర్ విభాగం పరీక్షలు బుధవారం ఉదయం, ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు ఈ నెల 11న పూర్తవుతాయని, 12న విద్యార్థుల రెస్పాన్స్ షీట్‌తోపాటు ప్రాథమిక కీని వెబ్‌సైట్‌లో ఉంచుతామని కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి తెలిపారు.

# ప్రభంజనం.. సంచలనం

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సంబరాలు జరిగాయి. ఇందులో పాల్గొన్న ప్రధాని మోదీ.. ప్రతీకార రాజకీయాలుండవని, పరివర్తన సాధిస్తామని హామీ ఇచ్చారు. బెంగాల్‌లో భాజపా విజయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అయితే పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ ఓటమి ఖాయమైన వెంటనే ఆ పార్టీ కార్యాలయాలపై దాడులు జరిగాయి. వాటితో సంబంధం లేదని భాజపా స్పష్టం చేసింది. ఓటమి నేపథ్యంలో కేరళ ముఖ్యమంత్రి విజయన్ రాజీనామా చేశారు.

కేరళలో ఓటమితో ప్రస్తుతం దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లెఫ్ట్‌కు అధికారం లేకుండా పోయింది. దాదాపు 50 ఏళ్ల తర్వాత లెఫ్ట్‌కు ఈ పరిస్థితి ఏర్పడటం గమనార్హం.

ముగ్గురు ముఖ్యమంత్రులు (స్టాలిన్, విజయన్, మమతా బెనర్జీ) పదవులను కోల్పోతున్నారు. ఇద్దరు (హిమంత బిశ్వ శర్మ, రంగసామి) నిలబెట్టుకున్నారు.

### బెంగాల్ దంగల్‌లో కమల వికాసం

తూర్పు ప్రాంతంలోని పశ్చిమ బెంగాల్‌లో భాజపా చరిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. మూడింట రెండొంతులకుపైగా మెజారిటీ సాధించింది. ఉదయం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచే భాజపా ఆధిక్యంలో ఉంది. అక్కడా ఇక్కడా అని కాకుండా సరిహద్దుల్లో, గిరిజన ప్రాంతాల్లో, పారిశ్రామిక కారిడార్లలో భాజపా హవా కొనసాగింది. కోల్‌కతాతోపాటు కొన్ని గ్రామీణ ప్రాంతాల్లోనే తృణమూల్ కొన్ని విజయాలను సాధించగలిగింది. బెంగాల్‌లో మెజారిటీ మార్కు 147 కాగా.. భాజపా 206 సీట్లు సాధించింది. తృణమూల్ 81 సీట్లకే పరిమితమైంది. భవానీపుర్‌లో పోటీ చేసిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన ప్రత్యర్థి, ప్రతిపక్ష భాజపా నేత సువేందు అధికారి చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. ఆమెతోపాటు దాదాపు 20 మంది మంత్రులు ఓడిపోయారు. సువేందు అధికారి రెండు చోట్లా విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో మమతా బెనర్జీ తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరి వరకూ వేచి ఉండాలని, విజయం తమదేనని మధ్యాహ్నం సమయంలో వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే సాయంత్రానికి తృణమూల్ పరాజయం పరిపూర్ణమైంది. వివాదాస్పద ఏజేయూపీ నేత హుమాయూన్ ఖాన్ తాను పోటీ చేసిన 2 స్థానాల్లోనూ విజయం సాధించారు. కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌధరి బహరంపుర్‌లో ఓడిపోయారు.

### కేరళ కాంగ్రెస్‌దే..

కేరళలో కాంగ్రెస్ పార్టీ ఎగ్జిట్ పోల్స్‌ను మించి భారీ విజయం సాధించింది. పదేళ్ల పినరయి విజయన్ పాలనను ప్రజలు తిరస్కరించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 102 స్థానాల్లో విజయం సాధించింది. లెఫ్ట్ కేవలం 35 స్థానాలకే పరిమితమైంది. కేరళలో కాంగ్రెస్ విజయం సాధించడంతో ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై ఊహాగానాలు మొదలయ్యాయి. రేసులో సతీశన్, కేసీ వేణుగోపాల్ తదితరులున్నారు. ఈశాన్యంలో పెద్దన్నలాంటి రాష్ట్రం అస్సాంలో వరుసగా మూడోసారి కమలం వికసించింది. హిమంత బిశ్వ శర్మ ఒంటి చేత్తో పార్టీకి తిరుగులేని విజయం సాధించిపెట్టారు. జలూక్‌బరీలో వరుసగా ఆరోసారి హిమంత గెలిచారు. ఆయనకు లక్షకుపైగా మెజారిటీ వచ్చింది. రాష్ట్రంలో మెజారిటీ మార్కు 64కాగా భాజపా కూటమి 102 సీట్లలో విజయం సాధించింది. భాజపా సొంతంగా మెజారిటీ (82) సాధించడం విశేషం. కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి మరోసారి సామాన్యుడైన అసామాన్యుడు రంగసామికే పట్టం కట్టింది. ఎన్డీయే కూటమిలో ఉన్న ఆయన రెండోసారి వరుసగా అధికారం చేపట్టనున్నారు. ఈ కూటమి 18 చోట్ల విజయం సాధించింది. యానాంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి మల్లాడి కృష్ణారావు ఘన విజయం సాధించారు. పశ్చిమ బెంగాల్‌లో విజయం సాధించడంతో దేశంలో ఎన్డీయే పాలనలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి పెరగనుంది. బెంగాల్ విజయంతో భాజపా స్వతంత్రంగా పాలించే రాష్ట్రాలు 15కు చేరనున్నాయి. అదనంగా బిహార్‌లో జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్, మేఘాలయలో నేషనల్ పీపుల్స్ పార్టీ తదితరాలతో కలిపి భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి చేరుతోంది.

## రేవంత్ పాలనలో

# నేరాల్లో రాష్ట్రం నంబర్ వన్

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు, ప్రభుత్వం ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. నేరాలను నియంత్రించడంలో ప్రభుత్వ వైఫల్యం చెందిందన్నారు. ఘటన జరిగి 36 గంటలు అయినా కేసులో ఎలాంటి పురోగతి కనిపించడం లేదన్నారు. అధునాతనమైన పరి జ్ఞానం మీ చేతిలో ఉన్నా ఒక్కరిని కూడా పట్టుకోని చేతగాని ప్రభుత్వంగా మారిందన్నారు. మా ఇంటిమీదికి హ్యాకర్లను పంప డం కాదు, మా సీసీ కెమెరాలను హాక్ చేయ డం కాదు, బీఆర్ఎస్ నేతలపై పసలేని కేసు లు పెట్టి ఆగం చేయడం కాదు చేతనైతే ప్రజ ల ప్రాణాలను కాపాడాలని సవాల్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి.. చర్లపల్లి జైల్లో ఉన్నప్పుడు కలిసిన ఖైదీలకు ఏమైనా ఫ్రీడం ఇచ్చారేమోననే అనుమానం కలుగుతున్నదని ఎద్దేవా చేశారు. ప్రజల మాన ప్రాణాలను కాపాడాల్సిన పోలీసులు వాటిని నియంత్రించా ల్సింది పోయి బీఆర్ఎస్ కార్యకర్తలనుపై కేసులు పెట్టి ఇబ్బంది పెడితే ఊరుకోబోమని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక తప్పక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ కార్యకర్తల కంటే హీనంగా కొంతమంది పోలీసులు పనిచేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ చందా నగర్లో చోరీకి పాల్పడితే ఇప్పటివరకు ఏం చేశారో తెలియదన్నారు. కోఠిలో ఏటీఎం వద్ద తుపాకులతో దాడి చేసి కాల్పులు జరిపి నగదు ఎత్తుకెళ్తే చర్యలు లేవని విమర్శించారు. సోషల్ మీడియాలో పిల్లలు పోస్టులు పెడితే రీట్వీట్ చేస్తే కేసులు పెట్టి జైల్లో పెట్టడమేనా పోలీసుల పని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు శవాలు, శివాలు తప్ప మరొకటి తెలవదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం, రేవంత్‌రెడ్డిని బండి సంజయ్ ఎందుకు విమర్శించడం లేదని ప్రశ్నించారు. కాందిశీకుల భూముల్లో కలిసి పనిచేసే వ్యవహారంలో ఏమైనా ఇబ్బంది కలుగుతుందా అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, నారదాసు లక్ష్మణ్‌రావు ఉన్నారు.

### మన్నె క్రిశాంక్‌కు పరామర్శ

సంగారెడ్డి జైలులో నిర్బంధంలో ఉన్న బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్‌ను సోమవారం కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాం గ్రెస్ ప్రభుత్వం అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకు బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసు లతో నిర్బంధానికి గురి చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడని ఆరోపించారు. పోలీసులు సీఎంకు ప్రైవేట్ ఆర్మీగా పనిచేస్తున్నారని, ఈ విధానం మం చిది కాదన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్ని స్తూ ప్రజల ముందుకు తీసుకువస్తున్నందుకే క్రిష్?ంప వరుసగా కేసులు నమోదు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. నాలుగేళ్ల కంటే తక్కువ శిక్ష ఉన్న కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వాల్సిన పరిస్థితిలో, 12 రోజులుగా జైలు లో పెట్టి 'హ్యాబిచువల్ అఫెండర్'గా చూపించడం దుర్మార్గం అని అన్నారు. క్రిశాంక్‌పై సుమారు 35 అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న నేరాలపై ప్రభుత్వం దృష్టి పెట్టకుండా సోషల్ మీడి యా పోస్టులపై కేసులు పెట్టడంలోనే బిజీగా ఉందని కేటీఆర్ విమర్శించారు. ఫోన్ ట్యా పింగ్, హ్యాకింగ్, జర్నలిస్టులపై వేధింపులు వంటి చర్యలు కొనసాగుతున్నాయి అని కేటీఆర్ అన్నారు. హైకోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండా క్రిశాంకును అరెస్ట్ చేయ డం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు సబిత ఇంద్రారెడ్డి, చింతా ప్రభాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో

# వేగం పెంచండి

(మొదటి పేజీ తరువాయి)

రైతుల నుంచి 14.40 లక్షల టన్నులకుపైగా కొనుగోళ్లు జరిగాయని, రైతుల ఖాతాల్లో రూ.2,001.96 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో సజావుగా కొనుగోళ్లు జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. వాతావరణ ప్రభావం ఎలా ఉన్నా కొనుగోళ్లు షెడ్యూల్ ప్రకారం నిరంతరాయంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. సోమవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరసరఫరాలశాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి, విపత్తు నిర్వహణశాఖ కార్యదర్శి హరిచందనలు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ "అకాల వర్షాలు సంభవించినప్పుడు ఆ ప్రభావం కొనుగోళ్లపై పడకుండా ప్రభుత్వం రైతాంగానికి అండగా ఉంటుంది. నల్గొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం వంటి జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలకు ధాన్యం తడిసిపోయింది. మహబూబాబాద్, సూర్యాపేట, కొత్తగూడెం జిల్లాల్లోనూ ఇటువంటి సంఘటనలు నమోదయ్యాయి. రాబోయే 3-4 రోజులు అకాల వర్షాలు పడే అవకాశం ఉందంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన సూచనను అధికారులు పరిగణనలోకి తీసుకోవాలి. వీటి ప్రభావం రైతులపై పడకుండా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద టార్పాలిన్లు ఉంచాలి.

## జంగిల్‌రాజ్‌కు చరమగీతం

(మొదటి పేజీ తరువాయి)

అని అభిప్రాయపడ్డారు. ఇక హింస అనే పీడ బంగాలీయులకు తొలగిపోయిందని వ్యాఖ్యానించారు. బంగాల్‌తోపాటు అసోం ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘన విజయంపై సోమవారం న్యూఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవాలకు ఆయన హాజరయ్యారు. వేడుకలకు ఆయన పంచెకట్టుతో విచ్చేశారు. ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. బంగాల్‌లో ప్రజాశక్తి గెలిచిందని, వారు మార్పు కావాలని కోరుకుని బీజేపీని గెలిపించారని కొనియాడారు. ఈగెలుపుతో శ్యామప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి లభిస్తుందని వ్యాఖ్యానించారు. బీజేపీ సుపరిపాలన రాజకీయాలకు ప్రజలు పట్టం కట్టారని శ్లాఘించారు. బెంగాల్ ప్రజల కలలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో హింసకు తావు లేకుండా పాలన అందిస్తామని వెల్లడించారు. తమకు ఎవరిపైనా ప్రతీకారం తీర్చుకోవాలని లేదని, కేవలం మార్పు మాత్రమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. విజయంలో బీజేపీ కార్యకర్తల కృషి ఉందని కొనియాడారు. క్షేత్రస్థాయిలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. బెంగాల్ గెలుపుతో గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించినట్లయిందని చమత్కరించారు. ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్ సరసన ఇప్పుడు బెంగాల్ కూడా చేరిందని వివరించారు. దేశంలో ప్రస్తుతం 20కి పైగా బీజేపీ, ఎన్డీయే కూటమి ప్రభుత్వాలున్నాయని వివరించారు. బెంగాల్ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అభివృద్ధి అజెండాతో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. విజన్, వికాస్.. ప్రస్తుతం నేటి యువతకున్న లక్ష్యాలని వివరించారు. కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకేకు మహిళలు తగిన గుణపాఠం చెప్పారని చురకలంటించారు. అసోంలో బీజేపీ విజయంపైనా ప్రధాని స్పందించారు. అభివృద్ధిపై తాము చూపుతున్న శ్రద్ధకు ప్రజలు మళ్లీ మద్దతు ఇచ్చారని అభిప్రాయపడ్డారు. తమిళనాడులో టీవీకే ఘనవిజయంపై ఆయన స్పందిస్తూ, పార్టీ అధినేత విజయ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. కేరళలో యూడీఎఫ్ విజయంపై ఆ కూటమికి శుభాకాంక్షలు తెలిపారు. పుదుచ్చేరి ప్రజలు ఎన్డీయే ప్రభుత్వంపై మరోసారి నమ్మకం ఉంచారని వ్యాఖ్యానించారు.

# కరెంట్ అక్రమాలపై సీబీఐ!

## జస్టిస్ లోకూర్ కమిషన్ నివేదిక ఆధారంగా విచారణ

హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందంతో పాటు యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో తీవ్ర అక్రమాలు చోటుచేసుకున్నాయని సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ మదన్ బి.లోకూర్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా..వీటిపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) విచారణ కోరాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. జస్టిస్ లోకూర్ నివేదికను సీబీఐకి అప్పగించాలని నిర్ణయించింది. మరోవైపు రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచాలని కూడా కేబినెట్ తీర్మానించింది. సీఎం ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం సచివాలయంలో సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా 9 నెలల క్రితం సీబీఐ విచారణను కోరిన రాష్ట్ర ప్రభుత్వం..తాజాగా విద్యుత్ రంగ నిర్ణయాలపై సైతం సీబీఐతో విచారణ జరిపించాలని నిర్ణయించడం గమనార్హం. మంత్రివర్గ భేటీ అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి..మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో కలిసి విలేకరులకు వివరాలను వెల్లడించారు.

### నిర్మాణం పేరిట నిధుల దుర్వినియోగం

'తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఏర్పడిన విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ నుంచి 1000 మెగావాట్ల విద్యుత్ కొనుగోళ్లకు దీర్ఘకాలిక ఒప్పందం చేసుకుంది. అలాగే 4000 మెగావాట్ల యాదాద్రి, 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక..ఈ వ్యవహారాల్లో తీవ్ర అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ కోసం 2024 మార్చి 14న కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ చట్టం కింద జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలతో అదే ఏడాది జూలైలో ఆయన విచారణ నుంచి వైదొలిగారు. ఆయన స్థానంలో జస్టిస్ లోకూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించగా, అదే ఏడాది అక్టోబర్‌లో ప్రభుత్వానికి 114 పేజీల నివేదికను సమర్పించారు. దీనిపై అడ్వకేట్ జనరల్ సూచనలు, సలహాలు తీసుకున్న ప్రభుత్వం.. తాజాగా మంత్రివర్గ సమావేశంలో చర్చించింది. కాగా నిష్పాక్షిక దర్యాప్తు కోసం సీబీఐ విచారణ కోరాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు ఉద్దేశపూరితంగా పక్క రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోళ్లు, విద్యుత్ కేంద్రాల నిర్మాణం పేరుతో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు..' అని మంత్రి పొంగులేటి ఆరోపించారు.

### ఆదాయ వనరుల నివేదికపై చర్చ

'ఆదాయ వనరుల సమీకరణపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికపై కేబినెట్ విస్తృతంగా చర్చించింది. రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి 4 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణ్యం సిఫారసుల మేరకు శాస్త్రీయ విధానంలో భూముల ధరలు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచాలని నిర్ణయించింది. ఈ నెల 26వ తేదీలోగా ఇందుకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేసి కొత్త ధరలు, చార్జీలను ప్రకటించాలని అధికారులను ఆదేశించింది.

### పరిహారం రేట్లపై అసంతృప్తి

వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఇప్పుడు ప్రభుత్వం చెల్లించే పరిహారం రేట్లపై అసంతృప్తి ఉంది. మార్కెట్ ధరలతో పోలిస్తే ప్రభుత్వం నిర్ణయించిన భూముల పరిహారం ధరలు భారీగా వ్యత్యాసమున్నాయి. అందువల్ల శాస్త్రీయ పద్ధతిలో ఈ ధరలను సవరించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ?జిల్లాల్లో ఉండే మార్కెట్ విలువల రివిజన్ కమిటీలు అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకుని విలువలను సవరించనున్నాయి.

### హిల్ట్ పీ దరఖాస్తుదారులకు అవకాశం

రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచేలోపు హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హిల్ట్ పీ) కింద దరఖాస్తు చేసుకునే వారికి కూడా అవకాశం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. భూముల ధరలు పెరిగేలోపు దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా పది శాతం చెల్లించేలా వెసులుబాటు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. మిగతా 90శాతం 90రోజుల్లో చెల్లించాల్సి ఉంటుంది.




## వేసవిలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- పార్డి బీ సర్పంచ్ మడి ప్రవీణ్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే ప్రజా తీర్పు భైంసా) మే 04**

నిర్మల్ జిల్లా కుబీర్ మండలం లోని పార్డి( బీ ) గ్రామ సర్పంచ్ మడి ప్రవీణ్ గ్రామస్తులకు అవగహన కల్పించారు.ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అయన కోరారు,అధిక ఉష్ణోగ్రతలు,శరీరంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున.ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, వికలాంగులు,యుక్తవయస్సులో ఉన్న యువత పెద్దవారు, అలాగే రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులు, ఇతరత ప్రాంతాలకు పని నిమిత్తం వెళ్లి పనులు చేస్తున్న టువంటి ప్రజలు, మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ సంధర్బంగా అయన మాట్లాడుతు, మధ్యహన్నం 12 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అవసరమైతే గాని బయటకు వెళ్లవద్దని కోరారు.ఎండలు తీవ్రంగ ఉన్నందున మద్యపానం, ధూమపానం పొగ త్రాగడం, వేడి ద్రవ పదార్థాలు టీ,కాఫీ, వాటికి దూరంగా ఉండాలని సూచించారు.మరియు శీతల పానీయాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.సాధ్యమైనంత వరకు నిమ్మ రసం,ఉదయం నుంచి సాయంత్రం వరకు మంచి నీళ్ళలో, ఓఆర్ యేస్, కలిపి,నీటిని సేవించడం, మంచిదని సూచించారు.



## భైంసా సబ్ కలెక్టర్ నీ కలిసిన బంజారా సంఘాల నాయకులు

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 04**

భైంసా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రము అందించిన ముధోల్ మండల్ బంజారా సంఘం, గిరిజన నాయకులు ప్రత్యేకంగా ఎస్టీ కూలద్రువికరణ పత్రం కొరకు ముధోల్ ఎమ్మార్వో గారు బంజారా గిరిజన కులాలకు క్యాస్ట్ సర్టిఫికెట్, అనగా కుల ధృవీకరణ పత్రం కొరకు గత పది నెలల నుంచి ఇబ్బందులు పెడుతున్నారు అలాగే పిల్లల చదువుకొరకై ముందుగా గురుకుల, మరియు నవోదయ, పరీక్షల కోసం అప్లై చేసుకోవాలంటే కుల దృవీకరణ పత్రం తప్పకుండా అవసరం దీనికి 1977 ఓటరు లిస్టులో తండ్రి, తాతయ్య కుటుంబంలో పెద్దవారి పేర్లు ఉండాలి అలాగే ఇప్పుడు కొత్తగా వచ్చిన ఎమ్మార్వో శ్రీలత నానా ఇబ్బందులు. పెడుతున్నారు.చిన్న కులమని కుల ధ్రువీకరణ పత్రం కొరకు చదువుతున్నటువంటి పిల్లలకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ యొక్క కులపు దృవీకరణ పత్రం అప్లై చేసుకోవాలంటే మీ సేవలో చేసుకున్న పట్టా పాసుపుస్తకం,పహాని అలాగే 1బి అడుగుతున్నారు మండలంలోని దాదాపు 12 మంది డిసెంబర్ నెలలో అప్లై చేశారు.కానీ ఇప్పటివరకు కుల దృవీకరణ పత్రం ఇంకా ఆమోదు చేయలేరు. దీని పట్ల ఎమ్మార్వో శ్రీలత గారీ చర్యలు తీసుకోవాలని భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ గారిని వినతి పత్రము అందించడం జరిగింది.అలాగే సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ గారు కూడా ఈ ఈ యొక్క సమస్యను రెండు రోజులోనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.వినతి పత్రము అందించిన గిరిజన నాయకులు, బంజారా సంఘం నాయకులు రాథోడ్ గణపతి, రాథోడ్ రామ్ నాథ్, తదితరులు ఉన్నారు.



## అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌కు భూమి కేటాయించాలి: తహసీల్దార్‌కు వినతి

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) మే 4**

పట్టణంలోని అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి కేటాయించాలని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సంఘం నాయకులు సోమవారం తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సుభాష్‌నగర్ పరిధిలోని 779 సర్వే నంబర్లకు చెందిన ప్రభుత్వ భూమిలో 10 గుంటలు కేటాయించాలని కోరారు. సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కమ్యూనిటీ హాల్ అత్యవసరమని పేర్కొన్నారు. వినతిపై తహసీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే స్థల పరిశీలన చేసి భూమి కేటాయింపునకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆరేపల్లి రాహుల్, ఆరేపల్లి రాకేష్, మాజీ వార్డు సభ్యుడు ఆరేపల్లి ఇలారావు, నాతరి మోహన్, ఆరేపల్లి రాయమల్లు, చిలుముల ప్రదీప్, ఆరేపల్లి రితీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్... మీ పోలీస్

- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ను మర్యాద పూర్వకంగా కలిసిన నిర్మల్ సబ్ డివిజన్ నూతన డీఎస్పీ పి.శ్రీనివాస్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 04(ప్రజాతీర్పు ):**



నిర్మల్ సబ్ డివిజన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ పి.శ్రీనివాస్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ,నూతన డీఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేసి, విధుల్లో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. అలాగే నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా స్పందించాలని తెలిపారు.

# ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి మిల్లులకు తరలించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 4**



ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి త్వరగా మిల్లులకు తరలించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మందమర్రి మండలం సారంగపల్లి, బొక్కలగుట్ట ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో ఒక భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టి కేటాయించిన మిల్లులకు త్వరగా తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బిరప్ప కామారతీ కల్యాణ మహోత్సవాన్ని సందర్శించిన శ్రీ భోస్లే నారయణ రావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 04**

నిర్మల్ జిల్లా ముదోల్ మండలం లోని బీద్రెల్లి గ్రామం లో మాజీ శాసన సభ్యులు,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి,భోస్లే నారయణ రావు పటేల్,బిరప్ప దేవుని కామారతీ కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై,బిరప్ప దేవుడి దర్శనం చేసుకున్నారు.బిరప్ప దేవుడి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో భోస్లే నారయణ రావు పటేల్ పలు గ్రామాల నుండి వచ్చినటువంటి భక్తులకు భోజనం వడ్డన చేసారు.మరియు భక్తుల యొక్క కష్ట,సుఖలని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిద్రెల్లి గ్రామానికి చెందిన కురుమ సంగం సభ్యులు,గ్రామస్తులు మరియు,బాసర మండల అధ్యక్షుడు మమ్మాయి రమేశ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర చంద్రే,తానూర్ మాజీ ఎంపీపీ చంద్ర కాంత్ యాదవ్,సాయినాథ్,అట్టళ్ దేవిదాస్,జాడే శ్రీనివాస్,ఆత్మ కమిటి డైరెక్టర్ స్వామి గారు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్ఠావరం పై దాడి 5 గురి అరెస్ట్

**(నారు కట్ల మధు, ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల ) మే 04**



వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేటలో పేకాట ఆడుతున్న 5 గురి పై కేసు నమోదు వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట్ గ్రామ సమీపంలో 5గురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు వారి ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. వివరాలు.. వేములవాడ రూరల్ మండల పరిధిలో గల హన్మాజిపేట నందు పేకాట ఆడుతున్న రామ్ రెడ్డి, దేవయ్య, సతీష్, భూమయ్య మరియు రణదీర్ రెడ్డి అను వ్యక్తులు పేకాట ఆడుతుండగా అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి పేక ముక్కలు, రూపాయలు 7750/- మరియు 4 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయటం జరిగింది. ఈ సందర్బంగా వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ అసంఘిక కార్యకలాపాలకు పాల్పడితే శిక్ష తప్పదు అని, అన్నీ గ్రామాలలో పేకాట స్థావరాలపై, గంజాయి పై ప్రత్యేక నిఘా పెట్టినట్టు తెలిపారు. కాబట్టి ఇలాంటి అసంఘిక కార్యకలాపాల పై సమాచారం అందించి పోలీస్ లకు సహకరించాలి అని వారి వివరాలు గొప్యం గా ఉంచటం జరిగింది అని తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలీ

**సిద్దిపేట జిల్లా మే 4(ప్రజా తీర్పు ప్రతినిధి):**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 69 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాజ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు




## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి...

- పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 4.**

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపుకలెక్టర్ లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జనాభ లెక్కల - స్వీయ గణన -2027 పై జిల్లా స్థాయి అధికారులకు ఈరోజు సాయంత్రం ప్రతి ఉన్నతాధికారి తమ కింది స్థాయి ఉద్యోగుల వరకు అందరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని భైంసా ఏ ఏం సి చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ కలెక్టర్ గారితో విన్నవించారు

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 04**



నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో భైంసా ఏఎంసి మార్కెట్ చైర్మన్ 50 వేల టన్నుల గోదామును పక్క రాష్ట్రం మహారాష్ట్ర లో ధర్మాబాద్ గోదాములో కాకానిక్ వారితో ఫోన్లో గోదాము స్థలం గురించి విన్నవించడం జరిగింది. అలాగే జాయింట్ కలెక్టర్ గారితో కూడా మాట్లాడి అదేవిధంగా మార్కెడ్ ఎండి, మహేష్ వారితో కూడా ఫోన్లో మాట్లాడి వాతావరణం పట్ల మొక్కజొన్న పంటలు కొనుగోలు నడుస్తున్న కేంద్రాల్లో ఇంకా 50 వేల టన్నుల గోదాము మాట్లాడి అలాగే సబ్ కలెక్టర్ గారు కూడా వారితో కూడా ఫోన్లో మాట్లాడి పక్క రాష్ట్రమైనటువంటి మహారాష్ట్ర మన రాష్ట్ర సరిహద్దు గల ప్రాంతం ధర్మబాదులోని ఇంకో 50 వేల టన్నులు మొక్కజొన్న పంట ఈ యొక్క గోదాంలో పడతాయని అన్నారు. దీనిపట్ల రైతులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల సుడిగుండంలో గొల్లపెల్లి మండలం

- అధికారుల స్పందన కరువు!
- అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుతో చెయ్యాలని వినతి
- కనీస సౌకర్యాల కోసం సామాజిక కార్యకర్తల వేడుకోలు

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 04**




జగిత్యాల జిల్లాలోనే అతిపెద్ద మండల కేంద్రమైన గొల్లపెల్లి నేడు అనేక సమస్యలతో అల్లాడుతోంది. ఎండలు మండిపోతున్న వేళ, అగ్నిప్రమాదాలు జరిగితే ఆదుకునే నాథుడే లేడని స్థానిక సామాజిక కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతల లక్ష్మణ్, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. అనంతరం గంగాధర మధుసూదన్ మాట్లాడుతూ మండల కేంద్రం చుట్టూ 24 గ్రామాలు ఉన్నప్పటికీ, అత్యవసర సేవల విషయంలో గొల్లపెల్లి తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. ?జగిత్యాల నుండి ఫైర్ ఇంజన్ రావాలంటే 18 కిలోమీటర్ల దూరం ప్రయాణించాలి. ఈలోపే జరగరాని నష్టం జరిగిపోతోంది. వేసవి దృష్ట్యా తక్షణమే ఫైర్ ఇంజన్ గొల్లపెల్లి మండలం లో అందుబాటులో ఉంచాలి. పీహెచ్ లో 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అత్యవసర మందులు పంపిణీ చేయాలిని గ్రామ పంచాయితీ పరిధిలోని వాటర్ ట్యాంకర్లను ఎప్పుడూ నీటితో నింపి సిద్ధంగా ఉంచాలి.అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రయాణికులు ఎండలో నిలబడలేక ఇబ్బంది పడుతున్నారు. వెంటనే బస్సు షెల్టర్ నిర్మించాలి.జగిత్యాల - ధర్మారం రూట్లో బస్సుల రద్దీ విపరీతంగా ఉంది. మహిళల సౌకర్యార్థం అదనపు బస్సు బస్సులను పెంచలని లనిరుద్యోగ యువతకు ఉచిత హెవీ డ్రైవింగ్ లైసెన్స్ మరియు డ్రైవింగ్ శిక్షణ అందించి ఆదుకోవాలిని ?గొల్లపెల్లి ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. తక్షణమే సంబంధిత శాఖల అధికారులు స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కు ఇచ్చిన వినాతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వాసులు సిరికొండ తిరుపతి, సరసాని అనిల్ రెడ్డి, సంగెం కళ్యాణ్, కంటే కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# 3 రాష్ట్రాల్లో బీజేపీ జయభేరి

**శ్రేణుల సంబరాలు**

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) మే 4:**



దేశవ్యాప్తంగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధిక్యం సాధించబోతున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుంటూ విజయోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బలమూరి వనిత మాట్లాడుతూ దేశంలో "కాంగ్రెస్ ముక్త్ భారత్" లక్ష్యంగా బీజేపీ వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. బెంగాల్ రాష్ట్రంలో సాధించిన విజయం రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా పునరావృతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్ మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో సాధించిన విజయం కార్యకర్తలకు ఉత్తేజాన్నిచ్చిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బెంగాల్ భూమిపై బీజేపీ విజయం సాధించడం చారిత్రాత్మకమని అన్నారు. దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు విధానాలు ఉండకూడదని నినదించిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆవిర్భావ స్థలంలో బీజేపీ విజయం సాధించడం వారికి ఘన నివాళి అని పేర్కొన్నారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసిపేట శివాజీ మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో విజయం తెలంగాణలో రాబోయే బీజేపీ ప్రభుత్వానికి నాంది అని అన్నారు. అస్సాం, బెంగాల్ రాష్ట్రాల్లో విజయాలు దేశ వ్యతిరేక శక్తులపై బీజేపీ సాధించిన విజయాలని పేర్కొన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభావం పెరుగుతోందని, తెలంగాణలో కూడా అధికారంలోకి రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ ముదిరాజ్, సుల్వ లక్ష్మి నర్సయ్య, జక్కుల నరహరి, కొండపర్తి సంజీవ్, మండల అధ్యక్షులు ఐత పవన్, మచ్చ విశ్వాస్, మడికొండ శ్రీనివాస్, సిరిశెట్టి మల్లేష్, రాజేష్ శర్మ, కన్నూరి భాస్కర్, బూడిద రమేష్, ఆడెపు కార్తీక్, రాం అశోక్, భూషిపాక సంతోష్, ఆంకార్ భరత్, పంగ రవితేజ, సాయి ప్రదీప్, కన్నూరి రాజనీకర్, బుంగ మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మేరుగు మల్లేష్ పై దాడి ఘటన పై,సీపీ,డీసీపీ,లు సమగ్ర విచారణ జరిపించాలి

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య డిమాండ్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాలస్ స్టాప్ రిపోర్టర్) మే 4**



బీ ఆర్ ఎస్ నేత మేరుగు ప్రసాద్ తండ్రీ మేరుగు మల్లేష్ పై ఆదివారం మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం జజ్జర్ వెల్లి గ్రామం లో కాంగ్రెస్ నేత లింగంపల్లి శంకర్, మరికొందరు కలిసి కత్తులతో దాడికి పాల్పడడం అమానుషమని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మేరుగు మల్లేష్ ను దుర్గం చిన్నయ్య సోమవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగాచిన్నయ్యమాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో మేరుగు ప్రసాద్ బీఆర్ఎస్ పార్టీ కి అనుకూలంగా ప్రచారం చేసి సర్పంచ్ గా బీఆర్ఎస్,బల పరిచిన అభ్యర్థి ని గెలిపించడం పై కక్ష గట్టిన కాంగ్రెస్ నేత లు మేరుగు మల్లేష్ పై కత్తులతో దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, కాంగ్రెస్ నేత నర్సింగరావుల ప్రోత్బలం తోనే బీఆర్ఎస్ కార్యకర్తలపై గ్రామంలో దాడు లు జరుగుతున్నాయని దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. స్థానిక రాజకీయాల్లో పెరుగుతున్న హింసపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మేరుగు మల్లేష్ ను కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం తో తీవ్రంగా గాయపడగా అతన్ని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా అంబులెన్స్ ను అడ్డుకొని చంపేస్తామని దాడికి పాల్పడ్డ వారు బెదిరించడం అమానుషమన్నారు. బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాల్లో హింస సంస్కృతిని కాంగ్రెస్ నాయకులు ప్రోత్సహిస్తున్నారన్నారు. పదేళ్లు రాష్ట్రం అధికారంలో ఉన్నపుడు ఇలాంటి హింసాత్మక చర్యలకు తాము పాల్పడలేదని చిన్నయ్య చెప్పారు బీఆర్ఎస్ పార్టీ నాయకుల సహనాన్ని కాంగ్రెస్ నాయకులు పరీక్షిస్తే ఇకపై పదిరెట్లు ఇలాంటి ఘటన లను తిప్పికొడతామని చిన్నయ్య హెచ్చరించారు. మరొకసారి ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా పోలీస్ ఉన్న తాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని చిన్నయ్య డిమాండ్ చేశారు.



## కేరళంలో కాంగ్రెస్ కూటమి విజయంపై కె ఎల్ ఆర్ హర్షం

**(వై యాదగిరి ప్రజా తీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే0 4**

కేరళంలో యూడిఎఫ్ కూటమి విజయం సాధించటంపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని భారీ ఆధిక్యం సాధించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ముఖ్యనాయకుల ప్రచారం కలిసి వచ్చిందని కెఎల్ఆర్. అన్నారు. అగ్రనేత రాహూల్ గాంధీ గారిని కేరళం ప్రజలు నమ్మారని తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల మాదిరిగానే కేరళంలో పలు సంక్షేమ పథకాలను యూడిఎఫ్ ప్రభుత్వంలో అమలు చేసేందుకు కేంద్ర నాయకత్వం తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఘన విజయానిచ్చిన కాంగ్రెస్ శ్రేణులకు లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## పేదల సంక్షేమమే లక్ష్యం

- గృహప్రవేశం, పరామర్శలతో ప్రజల్లో కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**(చంద్రశేఖర్ ప్రజా తీర్పు బీర్పూర్ మండలం) మే4**

జగిత్యాల నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని, పేదవాడి సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం బీర్ పూర్ మండలంలోని కండ్లపల్లి గ్రామంలో పర్యటించిన ఆయన, గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి మరియు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు. పేదల గృహప్రవేశంలో ఎమ్మెల్యే ఆత్మీయత:గ్రామానికి చెందిన తిరుమల గంగవ్వ-వెంకటేశం దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి సామాన్య కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేసిన ఆయన, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కేవలం ప్రారంభించడమే కాకుండా, ఆడపడుచుకు తోడబుట్టిన వాడిలా ఆ కుటుంబానికి చీరను కానుకగా అందించి తన ఆత్మీయతను చాటుకున్నారు. మృతుని కుటుంబానికి కొండంత అండ:అనంతరం గ్రామానికి చెందిన గంగాధరి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మరణించగా, వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మీనారాయణ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు:ఈ పర్యటనలో సర్పంచ్ సత్తెమ్మ , ఉప సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ రవి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు నారపాక రమేష్ పాల్గొన్నారు. అలాగే బీర్ పూర్ సర్పంచ్ హరీష్, రంగాసాగర్ సాగర్, నర్సింలపల్లె సుషీన్, ఇందిరానగర్ రాజ్ కుమార్, తిరుపతితో పాటు గ్రామ నాయకులు సంతోష్, పూర్ణ చందర్ సురేందర్ తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## నేడు కోహెడలో " మన పోలీస్ మన ఊరు" కార్యక్రమం

**కోహెడ, మే 4 (ప్రజాతీర్పు)**

సిద్దిపేట జిల్లా కొహెడలో నేడు (మే 5వ తేదీన) "మన పోలీసు-- మన ఊరు" కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కోహెడ ఎస్ ఐ అభిలాష్, సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ పాల్గొంటారని తెలిపారు. ఉదయం 8 గంటలకు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని ఈ పోటీలో అందరూ పాల్గొనవచ్చు అని తెలిపారు. " స్మోకింగ్ వద్దు", "డ్రింకింగ్ వద్దు", "డ్రగ్స్‌కు దూరంగా ఉండండి", "రోడ్ సేఫ్టీ పాటించండి" వంటి సామాజిక అంశాలపై ముగ్గులు వేయాలని కోరారు. సమాజానికి మంచి సందేశం అందించే ఉత్తమ ముగ్గులకు బహుమతులు ఉంటాయని తెలిపారు. ఉదయం 9:00 గంటలకు తంగళ్ళపల్లి రోడ్ లో ని "శ్రీలక్ష్మి గార్డెన్స్"లో సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో యువత, గ్రామ ప్రజలకు గ్రామాల అభివృద్ధి, శుభ్రత సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి హాజరైన అందరికీ భోజన ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. గ్రామ ప్రజలుపెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేయాలని కోహెడ ఎస్సై అభిలాష్ సర్పంచ్ సుజాత బాలకిషన్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ఆహ్వానం

**బీర్పూర్ , మే 4 (ప్రజాతీర్పు)**



బీర్పూర్ రైతు వేదిక మరియు కండ్లపల్లి రైతు వేదికలో నిర్వహించనున్న ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక వ్యవసాయ శాఖ కార్యక్రమంలో భాగంగా రైతు వారంరైతు వేదిక స్థాయి సమావేశంలి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు ఖరీఫ్ సీజన్లో తీసుకోవాల్సిన పలు పంటల సాగు జాగ్రత్తల పైన అవగాహన కల్పించడం జరిగింది అలాగే మట్టి ఆరోగ్య యాజమాన్యం తీసుకోవలసిన జాగ్రత్తలు మట్టి పరీక్ష చేయించుకోవడం అనుగుణంగా ఎరువుల వాడకం చేపట్టడం పచ్చి రొట్టె ఎరువుల లాంటి వాటిని సాగు చేసి భూసారాన్ని పెంచాలని రైతులని కోరారు సమగ్ర పోషక యాజమాన్యం పైన ఎరువుల సమతుల్య వినియోగం పైన సేంద్రియ ఎరువుల ప్రోత్సాహం పైన సూక్ష్మ పోషకాల అవసరాల మీద పంటల మార్పిడి ఉపయోగాల పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది అలాగే నానో యూరియా నానో డి ఏ పి లాంటి ఎరువుల వినియోగం అవగాహన కల్పించడం జరిగింది ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు అవగాహన పెంచుకొని నేల ఆరోగ్యం మరియు రైతు ఆరోగ్యం మెరుగుపరచుకోవాలని రైతులను కోరారు సన్న రకం వరి వంగడాల సాగు ప్రోత్సాహం పైన వరి సన్న రకానికి ప్రభుత్వం ఇస్తున్నటువంటి అనువుగా ఉండేటువంటి కోరారు బీపీటీ 5204 ఆర్ఎన్ఆర్ 15 0 4 8 కేఎన్ఎమ్ 16 38 జేజియన్ 17 98 జై శ్రీరామ్ హెచ్ఎంటి సోనా లాంటి రకాలను సాగు చేయాలని రైతులను కోరారు యూరియా బుకింగ్ యాప్ పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది పంట అవశేషాలను కాల్చకూడదని తద్వారా భూసార నష్టం మరియు వాయు కాలుష్యం రైతులకు ఉపయోగపడే నేలలో ఉన్నటువంటి సూక్ష్మజీవులన్నీ నాశనం అవుతాయని వాటిని జీవవైవిధ్య నష్టానికి కారకులం కాకూడదని రైతులకు విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నీల తిరుపతి వ్యవసాయ విస్తరణ అధికారులు అయ్యోరు వినోద్ మరియు వి.శిరీష బీర్పూర్ సర్పంచ్ హరీష్ గారు మరియు అన్ని గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు



## వ్యవసాయ వారోత్సవాలు

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్( మే 4**

ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయా ఉద్యనన వన శాఖల వ్యవసాయ వారోత్సవాలు మొదలు పెట్టారు. సోమవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల రైతువేదికలో, ఏడిఏ రాజానరేందర్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు, ప్రభుత్వం ఏర్పడిన నుండి నేటివరకు రైతులకు వ్యవసాయా శాఖ ద్వారా అందించిన వివిధ పధకాలను ఏడిఏ,వివరించారు, రైతులు కొంత వరకైనా సేంద్రియా వ్యవసాయం వైపు మారాలని కోరారు. నేల ఆరోగ్యం పరిరక్షించాలని కోరారు. మట్టి నమ్మునాలను తీసి పరీక్షలు చేయించుకోవాలని, పరీక్షల ఫలితాలను బట్టి ఎరువుల వినియోగం ఉండాలని తెలిపారు. ఏఈఓ సిహెచ్,తిరుపతి మట్టి నమూనాలు ఎలా తీయ్యాలో డెమో చేసి రైతులకు చూపిస్తూ వివరించారు. గురజాల రైతువేదికలో ఏవో, సుద్దాల ప్రేమ్ కుమార్, అధ్యక్షతన కార్యక్రమం జరిగింది, నేల ఆరోగ్యం పరిరక్షణ, సేంద్రియ సాగు విధానాలు,రాబోవు వానకాకానికి అనుకూల వరి వంగడాలను తెలుపుతూ వివరించారు. ఏఎస్ఐ, గురజాల అలీ.. మాట్లాడుతూ నకిలీ విత్తన సాగు చేసిన కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. అనంతరం ఏఈఓ కే. శ్రీను మట్టినామునా సేకరణ విధాన్నన్ని డెమో చేసి రైతులకు చూపుస్తూ వివరించారు. కార్యక్రమం లో పశు వైద్యురాలు పావని,, హెచ్ ఓ,అర్చన, బెల్లంపల్లి డిటి,హమీద్,హెచ్ ఈ ఓ, శ్వేత, రైతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 04(ప్రజాతీర్పు ):**



వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సారం గాపూర్ మండలం ఆలూరు గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు తీరును ఆయన పరిశీలించారు. కొనుగోలుకు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ, ధాన్యం అమ్మేందుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, రైతులకు త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. తగినన్ని గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిర్ణీత తేమశాతానికి రాగానే ధాన్యం తూకం వేసి, వెంటనే వరి ధాన్యాన్ని తరలించాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆటోమేటిక్ ప్యాడి క్లీనింగ్ యంత్రం పనితీరును పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ, ప్రతి రైతు తమ ధాన్యాన్ని శుభ్రపరచి మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు. ఇలా చేస్తే రైతులు నష్టపోకుండా ఉంటారని వివరించారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, తహసిల్దార్ విజయ కాంతారావు, ఎంపీడీవో లక్ష్మీ కాంతరావు, సర్పంచ్ ఈర్ల చిన్నయ్య, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు రాయల రాజేష్ మృతి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు టేకులపల్లి)మే 4**



టేకులపల్లి :రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి,కొద్ది రోజులుగా చికిత్స పొందుతున్న టేకులపల్లి మండల తెలుగు యువత అధ్యక్షుడు రాయల రాజేష్(29) సోమవారం ఉదయం మృతి చెందారు .స్థానికులు తెలిపిన వివరాలప్రకారం.. టేకులపల్లికి చెందిన రాయల రాజేష్ స్థానికంగా హోల్‌సేల్ వ్యాపారం నిర్వహిస్తూ, తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం' తెలుగుయువత'లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో మే 1వ తేదీన తన షాపులో పనిచేసే శ్యామ్‌తో కలిసి బైక్‌పై పెట్రోల్ బంకుకు వెళ్తుండగా,మార్గమధ్యలో అకస్మాత్తుగా రోడ్డుపైకి గేదె అడ్డు రావడంతో ప్రమాదంజరిగింది.గేదెను తప్పించబోయి బైక్ అదుపు తప్పడంతో ఇద్దరూ కింద పడిపోయారు.ఈ ప్రమాదంలో రాజేష్ తలకు తీవ్ర గాయాలు కాగా,శ్యామ్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి.వెంటనే వారిని 108 వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి ఖమ్మంకు తరలించగా,చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో రాజేష్ సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు.మృతుడు రాయల రాజేష్ తల్లిదండ్రులు రాయల నాగేశ్వరరావు మరియు నాగేంద్రమ్మ.మృతుడి తండ్రి రాయల నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టేకులపల్లి ఎస్ఐ అలకుంట రాజేందర్ కేసు నమోదుచేసి,దర్యాప్తు చేస్తున్నారు. రాజేష్ మృతి పట్ల స్థానికులు,పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తుల నిరాకరణపై వ్యవసాయ కార్మిక సంఘం ఆగ్రహం

**మంథని, మే 04 (ప్రజాతీర్పు)**



మంథని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కొంతమంది దరఖాస్తుదారుల దరఖాస్తులను స్వీకరించకుండా రెవెన్యూ అధికారులు నిరాకరించడం సరికాదని వ్యవసాయ కార్మిక సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ విమర్శించారు. ఈ విధానాన్ని సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇంతకు ముందు ప్రజావాణి కార్యక్రమం జిల్లా కేంద్రంలో నిర్వహించబడేదని, దూర ప్రాంతాల నుండి వచ్చే గ్రామీణ పేద ప్రజల ప్రయాణ భారం, సమయ నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని నిర్ణయం తీసుకుందని ఆయన పేర్కొన్నారు. ఆ నిర్ణయంతో ప్రజలు సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపాలని పదేపదే పేర్కొంటున్నారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా భవన్‌లో ప్రజా దర్బార్ పేరుతో దరఖాస్తులను స్వీకరిస్తుందని తెలిపారు. అయితే క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులకు ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధి కనిపించడం లేదని విమర్శించారు. మంథని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అధికారులు వ్యవహరించిన తీరు సరైంది కాదని అన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తుదారుని నుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. దరఖాస్తును స్వీకరించలేని పరిస్థితుల్లో వ్రాతపూర్వకంగా సమాధానం ఇవ్వాలని, ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించి పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,04(ప్రజాతీర్పు ):**

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్డీఓ కార్యాలయం నిర్మల్, సబ్ కలెక్టర్ కార్యాలయం భైంసాలో డివిజన్ వారీగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం



జరుగుతుందని తెలిపారు. మారుమూల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే గణనలో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. అధికారులు తప్పనిసరిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ పొందిన మీసాల శ్రీజ అగ్రికల్చర్ ఆగ్రానమిలో పిహెచ్ డి పూర్తి

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) మే 4**

రేపాక గ్రామానికి చెందిన మీసాల శ్రీజ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి పిహెచ్ డి పట్టా పొందింది. 2021 - 2026 విద్యా సంవత్సరానికి గాను పి హెచ్ డి ( అగ్రికల్చర్ అగ్రనామి ) శ్రీజ పట్టా పుచ్చుకుంది. గైడ్ గా డాక్టర్ బి. పద్మజ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ నేత్రుత్వంలో పి హెచ్ డి ని శ్రీజ పూర్తి చేసింది. వైవా పరిశీలకులుగా వ్యవవహరించిన తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం సైంటిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. మురళి చేతుల మీదుగా పట్టా అందుకోగా .నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలో జిల్లెల్ల లోని బాబు జసగజీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో టీచింగ్ అసోసియేట్ గా విధులు నిర్వర్తిస్తోంది. ప్రాథమిక విద్యను ఇల్లంతకుంట మండలం తాళ్ళల్ల పల్లె ప్రభుత్వ పాఠశాలలో కొనసాగించిన శ్రీజ 5వ తరగతి నుండి 10 వ తరగతి వరకు తంగళ్లపెల్లి మండలం బాలికల గురుకుల పాఠశాల బద్దెన పెల్లిలో చదివి పదవతరగతిలో 10/10 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రధమ ర్యాంకు సాధించింది. ఇంటర్ శ్రీచైతన్య కళాశాల హైదరాబాద్, బి ఎస్సి ( అగ్రి కల్చర్ ) ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ హైదరాబాద్ లో , ఎమ్మెస్సి ( అగ్రికల్చర్ ఇన్ అగ్రనామి ) ఒడిస్సా వ్యవసాయ విశ్వ విద్యాలయం, పి హెచ్ డి ( అగ్రికల్చర్ ఇన్ అగ్రనామీ ) ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయం లో పూర్తి చేసి తన ప్రతిభను చాటుకుంది. సాధారణ కుటుంభం నుండి వచ్చిన శ్రీజ అసాధారణ అగ్రికల్చర్ డాక్టరేట్ పట్టాను అందుకోవడం చాలా సంతోషంగా ఉందని వారి తల్లి హంసలీల తండ్రి రాజమౌళి మరియు బంధువులు, మిత్రులు, మండల ప్రజలు అభినందిస్తున్నారు.



## డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి, వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 4**

డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని బెల్లంపల్లి డివిజన్ పరిధిలో బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నోడల్ అధికారిగా రాజస్వ మండల అధికారిని నియమించి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరించిన 30 రోజులలోగా పరిష్కరించాలని, లేని పక్షంలో తిరస్కరణ, అందుకు గల కారణాలతో దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత వివరాలను పోర్టల్ లో నమోదు చేసి అర్జీదారులకు రసీదు అందించాలని, దరఖాస్తుదారులు ప్రజావాణి పోర్టల్ లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, కుర్చీలు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డు సమస్యపై నిరాహార దీక్షలు విరమణ ప్రభుత్వం హామీతో ఉద్యమానికి విరామం

**(వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్ జిల్లా) మే 04**

మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి,జవహర్ నగర్ డివిజన్‌లో డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కోసం గత పది రోజులుగా కొనసాగుతున్న నిరవధిక రీలే నిరాహార దీక్షలను సోమవారం విరమించారు. డంపింగ్ యార్డు వ్యతిరేక జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షలు, రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన హామీతో ముగిసినట్లు నాయకులు తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడంతో, జేఏసీ ప్రతినిధులు తమ నిరసన కార్యక్రమాన్ని విరమించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ జేఏసీ నాయకులకు నిమ్మరసం అందజేసి దీక్షను అధికారికంగా విరమింప చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సంవత్సరాలుగా కొనసాగుతున్న డంపింగ్ యార్డు సమస్యపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం శుభపరిణామమని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జవహర్ నగర్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు డంపింగ్ యార్డు కారణంగా దుర్వాసనలు, కాలుష్యం, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని నాయకులు గుర్తుచేశారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ముప్పు రామారావు, జేఏసీ ప్రతినిధులు శంకర్ నారాయణ, పద్మచారి, ఎనుగు సంజీవరెడ్డి, మారం సమ్మిరెడ్డి, గావిని స్వర్ణ శ్రీనివాస్, జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, జేఏసీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యమానికి మద్దతు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు దిశగా ముందడుగు పడాలని వారు ఆకాంక్షించారు.




## నిర్మల్ పోలీస్...మీ పోలీస్

- బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం
- గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం
- జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 04(ప్రజాతీర్పు ):**

జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## గర్భిణికి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న ఆటో కార్మికుడు అభిరామ్

**(దండే భూమన్న, ప్రజా తీర్పు మంచిర్యాల) మే 04**



మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని ఆటో యూనియన్‌కు చెందిన ఎన్‌వీకే శ్రీ మన్నెగూడ గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు అభిరామ్ మానవత్వాన్ని చాటుకున్నాడు. పురిటి నొప్పులతో బాధపడుతున్న ఒక గర్భిణీ మహిళను తన ఆటోలో ఆసుపత్రికి తరలించాడు. అక్కడ ఆమెకు అత్యవసరంగా ఆపరేషన్ చేయాల్సి ఉందని, రక్తం అవసరమని వైద్యులు తెలియజేయడంతో, ఎక్కడికీ వెళ్లకుండా తానే రక్తదానం చేస్తానని ముందుకొచ్చాడు. ప్రస్తుత కాలంలో సొంత బంధువులే ఆరోగ్యం బాగోలేకపోతే పరామర్శించుకునే పరిస్థితుల్లో, తన ఆటోలో ప్రయాణించిన గర్భిణి స్త్రీకి రక్తదానం చేసి ఆమె ప్రాణాలను కాపాడడంతో పాటు పుట్టబోయే శిశువుకు కొత్త జీవితం ఇచ్చిన వ్యక్తిగా అభిరామ్ నిలిచాడు. ఈ సంఘటనపై తాండూర్ మండల ఆటో యూనియన్ అతనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. రక్తం కొనుగోలు చేయలేనిది, యంత్రాలతో తయారు చేయలేనిది. కాబట్టి, మానవ శరీరమే దీనికి మూలమని పేర్కొంటూ అభిరామ్ చేసిన సేవను కొనియాడింది. జిల్లా బి ఆర్ టి యు అధ్యక్షుడు కూడా అభిరామ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి:

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా) మే 04**



సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐ డి ఓ సి )లోని సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్ మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 74 దరఖాస్తులను అధికారులు నేరుగా ప్రజల నుండి స్వీకరించారు. ఇందులో భూ సంబంధిత సమస్యలు, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, మరియు స్థానిక మున్సిపల్ సమస్యలపై ప్రజలు విన్నవించుకున్నారు. స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్లు, ఆయా విభాగాల అధికారులతో ఫోన్ ద్వారా మరియు నేరుగా మాట్లాడారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, నిబంధనల ప్రకారం అతి తక్కువ సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, "ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి స్థితిగతులను నిరంతరం పర్యవేక్షిస్తామని క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి పథకం ప్రజలకు చేరాలి

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని, మే 4, (ప్రజా తీర్పు):**

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రజలకు చేరాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. సోమవారం ఎన్‌టిపిసి పీటీఎస్‌లోని కాకతీయ కళ్యాణ మండపంలో నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదలు, మహిళలు, నిస్సహాయ స్థితిలో ఉన్న వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, వాటి వివరాలు ప్రజా ప్రతినిధులకు పూర్తిగా తెలియక ప్రజలకు చేరడంలో లోపాలు ఉన్నాయని గమనించానన్నారు. ఈ నేపథ్యంలో పథకాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రజా ప్రతినిధులు, స్వశక్తి మహిళలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాలను రూపొందించి అమలు చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన రామగుండాన్ని పునర్నిర్మాణం చేసేందుకు మంత్రి శ్రీధర్ బాబు, ఉప ముఖ్యమంత్రి సహా మంత్రులంతా సహకరిస్తున్నారని తెలిపారు. రామగుండం దేశానికి విద్యుత్ సరఫరా చేయడంతో పాటు రాష్ట్రానికి తాగునీరు, సాగునీరు అందిస్తున్న ప్రాంతమని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నిధులు రాబట్టి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. నగర పాలక సంస్థ ద్వారా రూ.577 కోట్ల అభివృద్ధి పనులు, సింగరేణి సంస్థ ద్వారా రూ.105 కోట్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.230 కోట్లు, ఐటీఐని ఏటీసీగా అభివృద్ధికి రూ.50 కోట్లు, ఫ్లైఓవర్‌కు రూ.25 కోట్లు, పెద్దంపేట డబుల్ రోడ్డు రూ.20 కోట్లు, ధర్మారం--కుక్కలగూడూరు రోడ్లకు రూ.60 కోట్లు, ఇతర రహదారులకు రూ.110 కోట్లు, హామ్ రోడ్లకు రూ.150 కోట్లు, లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.75 కోట్లు, పాలకుర్తి ఇరిగేషన్



ప్రాజెక్ట్‌కు రూ.400 కోట్లు కేటాయించినట్లు వివరించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి కొత్త భవనానికి రూ.25 కోట్లు, అదనపు భవనానికి రూ.160 కోట్లు, కోర్టు భవనానికి రూ.50 కోట్లు, నర్సింగ్ కళాశాలకు రూ.36 కోట్లు, పీజీ కాలేజీ భవనానికి రూ.10 కోట్లు, అంబేద్కర్ పార్క్‌కు రూ.12 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. సింగరేణి పాత పవర్ హౌస్ స్థలం సహా ప్రభుత్వ భూములను ఇందుకు పరిశీలిస్తున్నామన్నారు. ఎన్‌టిపిసి ద్వారా మరిన్ని విద్యుత్ యూనిట్లు, మేడిపల్లి ఓసీపీ వద్ద జలవిద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నామన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రామగుండాన్ని విద్య, వ్యాపార, ఉపాధి కేంద్రంగా మాత్రమే కాకుండా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. రామగుండం మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గతంలో నిర్లక్ష్యానికి గురైన నగరాన్ని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆస్తి పన్ను వసూళ్లు, స్త్రీ నిధి అమలు, వాటర్ హార్వెస్టింగ్, అమృత యాప్ సేవల్లో రామగుండం ముందంజలో ఉందన్నారు. జనగణనలో స్వీయ నమోదు సదుపాయాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో గంగయ్య, ఎస్ఈ గురువీర, పీడీ (హౌసింగ్) రాజేశ్వర్, ఇతర శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను సమర్పించారు. వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖల స్టాళ్లను ఎమ్మెల్యే, మేయర్ సందర్శించారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యుత్ భద్రత పోస్టర్ ఆవిష్కరణ, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ, చీరల పంపిణీ ప్రారంభించారు. రూ.48.58 కోట్ల స్త్రీ నిధి చెక్కులు పంపిణీ చేయడంతో పాటు పీఓఎస్ యంత్రాలను ఎస్-ఎల్‌ఎఫ్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలని కవిత, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గడ్డం తిరుపతి, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ గొంతుకగా మారిన జీవన్ రెడ్డి...

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 4.**



జీవన్ రెడ్డి కొడిమ్యాలలో ధర్నా చేయడం విడ్డూరంగా ఉంది. చొప్పదండి నియోజకవర్గంలో వరిధాన్యం కొనుగోలు సజావుగా జరుగుతున్నాయి. ప్రశ్నించే గొంతుక అని చెప్పుకునే జీవన్ రెడ్డి బిఆర్ఎస్ గొంతుకగా మారిపోయారు అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం మోతే రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఇరువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో క్వింటాలకు 10 కేజీల ధాన్యం కటింగ్ చేసి రైతులను గోసపెట్టిన బిఆర్ఎస్ పక్షాన జీవన్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. గత దశాబ్ద కాలంలో ఎన్నో వందల సార్లు బిఆర్ఎస్ అవినీతి పాలనపై విమర్శించిన మొదటి వ్యక్తి జీవన్ రెడ్డి. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు వ్యవసాయానికి 2 లక్షల 68 వేల కోట్లు ఖర్చు చేస్తే, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఒక లక్ష 52 వేల కోట్లు ఖర్చు చేసింది. 25 లక్షల మంది రైతులకు ఒకే దఫా రుణమాఫీ 21,000 వేల కోట్లు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులకు సైతం రుణమాఫీ అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి కేంద్ర ప్రభుత్వం లారీలకు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు వల్ల ధాన్యం సేకరణలో కొంత ఆలస్యం అయింది. రైతులను దోచుకునే సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకు లేదు. జీవన్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి గారిని విమర్శిస్తే ప్రజల్ను నవ్వుకుంట్నున్నారు. దశాబ్ద కాలం బిఆర్ఎస్ పార్టీని విమర్శించిన జీవన్ రెడ్డి గారు వారి విమర్శలు త్వరగా మర్చిపోయారు అనుకుంటా. కానీ ప్రజలు మర్చిపోలేదు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలి. బిఆర్ఎస్ హయాంలో క్వింటాలు కు 5 నుండి 10ఎన్ల ల ధాన్యం దోపిడి జరిగిందా లేదా అని కొండగట్టు మీద ఒట్టు వేసి చెప్తున్న రాజీనామా చేయడానికి నేను సిద్ధం. బిఆర్ఎస్ పార్టీలో ప్రభుత్వంలో దోపిడి జరగలేదు అని కొండగట్టు మీద ఒట్టు వేసి బి అర్ ఎస్ నాయకులు చెప్పాలి. ప్రతిపక్షాలు విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలి కానీ అదే పనిగా విమర్శించడం అధికారం కోసం పాకులాడడం మానుకోవాలి అన్నారు.

ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూజిల్లా మంత్రి లక్ష్మణ్ కుమార్ అనునిత్యం జిల్లా కలెక్టర్ గారితో ధాన్యం కొనుగోలుపై చర్చిస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో సెర్ఫ్ పిఎస్సిఎస్ మెప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగలు కేంద్రాలు ప్రారంభభించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన కరెంటు,సాగునీరు అందించడంతో గతంలో కన్నా అత్యధిక మొత్తం లో వరి పంట రైతులు సాగు చేశారు. జగిత్యాల జిల్లాలో 100 రైస్ మిల్లులు ఉండగా, కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సిఐ ధాన్యం సేకరణలో జాప్యం వల్ల రైస్ మిల్లులో ఇంకా గత సీజన్ ధాన్యం అలాగే ఉండిపోయింది. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎఫ్ సిఐ ద్వారా త్వరితగతిన ధాన్యాన్ని తరలించాలి. కేంద్ర ప్రభుత్వం దొడ్డు వడ్లకు మద్దతు ద్వారా ప్రకటించి సన్న వడ్ల కన్నా ఎక్కువ రేటు ఉండడం వల్ల దొడ్డు రకం సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు.దొడ్డు వడ్ల కొనుగోలుకు కేంద్రం త్వరితగతిన చర్యలు చేపట్టాలి. మొక్కజొన్న కొనుగోలుకు 2,400 మద్దతు ధర ప్రకటించి కేంద్రం చేతులు దులుపుకుంటుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో క్వింటాలుపై ?1,000 అధికంగా భరించి మక్కలు కొనుగోలు చేస్తుంది. మార్క్ ఫెడ్ అదేవిదంగా సివిల్ సప్లై కార్పొరేషన్ కేంద్ర ప్రభుత్వ ధోరణి వల్ల రెండు అత్యంత నష్టాల్లో కొనసాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం మక్కలు, దొడ్డు వడ్ల ఎగుమతిలో చొరవ చూపి త్వరితగతిన ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలి. లారీలకు జిపిఎస్ సిస్టం పెట్టడం వల్ల లారీ అసోసియేషన్ రైస్ మిల్లర్లకు కొంత ఇబ్బందిగా మారిందని ప్రభుత్వం జిపిఎస్ సిస్టం నిబంధనలు సడలించడం వల్ల ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతాయని అన్నారు. జీవన్ రెడ్డి గతంలో వ్యక్తిగతంగా విమర్శించిన పట్టించుకోలేదని ప్రభుత్వాన్ని పదేపదే విమర్శిస్తే ఊరుకునేది లేదని అన్నారు . రైతులు నాణ్యమైన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లి మద్దతు ధర పొందాలని సూచించారు. రేపు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో అధికారులు రైస్ మిల్లర్లు లారీ అసోసియేషన్ వారితో సమావేశం ఉందని ధాన్యం కొనుగోలులో త్వరితగతిన జరిగేలా చూస్తామని అన్నారు . ప్రశ్నించే గొంతుక రాష్ట్ర ప్రభుత్వాన్ని మాత్రమే విమర్శించడం కాదని ధాన్యం సేకరణలో కేంద్రం జాప్యం కూడా ఉందని కేంద్రాన్ని కూడా ప్రశ్నించాలని పరిష్కార మార్గాన్ని చూపాలని, చొరవ తీసుకోవాలని అన్నారు . రైతుల పేరు చెప్పుకొని పబ్బం గడపవద్దు అని అన్నారు. నేడు దేశంలో అత్యధిక జీఎస్టీ పన్నుల చెల్లింపులో తెలంగాణ అగ్రభాగాన ఉందని తెలంగాణకు నిధుల కేటాయింపులో కేంద్రం మొండి వైఖరి వీడాలనీ అన్నారు. కాంగ్రెస్ హయాం లో అత్యధిక సార్లు గెలిచింది. అత్యధిక సార్లు ఓడింది. అత్యధిక అవకాశాలు పొందింది జీవన్ రెడ్డి గారని. అధికార దాహం ఇంకా పోలేదని అనునిత్యం వార్తల్లో ఉండాలనే ఆకాంక్షతో నేడు ధర్నా చేపట్టారని ధర్నాలో ఉన్న స్థానిక మాజీ ఎమ్మెల్యే గారిని జీవన్ రెడ్డి గారు అనేక మార్లు విమర్శించారని,కొత్త ఇల్లు కట్టుకున్నా దళితుడు అని చూడకుండా విమర్శించారనీ ఇప్పుడు ఇద్దరు ఒకే ఫోటోలో ధర్నా లో కనిపిస్తున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఘాజంగి నందయ్య మున్సిపల్ చైర్మన్ వాణి శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి బండ శంకర్ దామోదర్ రావు గట్టు సతీష్ అడువాల లక్ష్మణ్ గిరి నాగభూషణం బాలముకుందం రాములు సురేంద్రరావు మహేష్ కౌన్సిలర్లు సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఐ, రోబోటిక్స్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం

- విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుకి దోహదం
- అదనపు కలెక్టర్ అరుణశ్రీ

**గోదావరిఖని,, ప్రజా తీర్పు ) మే 4:**

వేసవి సెలవులను సృజనాత్మకంగా వినియోగించుకునేందుకు తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్, టీ ఫైబర్, సూపర్ టీచర్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సూపర్ సమ్మర్ కంప్యూటర్, ఏఐ a రోబోటిక్స్ లెర్నింగ్ ప్రోగ్రాం' సోమవారం ప్రారంభమైంది. గాంధీనగర్‌లోని గాంధీ పార్క్ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న ఈ శిబిరాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆమె, లెర్నింగ్ ప్రోగ్రాం నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కంప్యూటర్, కృత్రిమ మేధస్సు (ఏఐ), రోబోటిక్స్ రంగాల్లో ప్రాయోగిక జ్ఞానం పొందాలని సూచించారు. భవిష్యత్తులో సాంకేతికత కీలక పాత్ర పోషించనున్న నేపథ్యంలో ఇలాంటి సమ్మర్ క్యాంపులు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర వహిస్తాయని అరుణశ్రీ పేర్కొన్నారు. ఈ క్యాంప్‌లో భాగంగా కంప్యూటర్ వినియోగం, ఏఐ దైనందిన జీవితంలో ఉపయోగాలు, సరళమైన రోబోటిక్స్ నమూనాల తయారీ, ప్రాజెక్ట్ ప్రదర్శనలు వంటి అంశాల్లో శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ మల్లేశం, డీఆర్పీ ఎన్. రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. రాంబాబు, స్వరూప్ చంద్, రమేష్, పీఆర్పీ శ్రీలతతో పాటు తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ మేనేజర్ శ్రీరామ్ రాహుల్ జువ్వాడి బృందం పాల్గొన్నారు.



## మేడిపల్లి మండలంలో రైతుల నిరసన

- వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలపై ఆగ్రహం
- తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పణ

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే04**

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవకతవకలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతులు మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలులో ప్రతి బస్తాకు మూడు కిలోల చొప్పున తరుగు తీస్తున్నారని, ఇది తమపై జరుగుతున్న అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైన అక్రమాలు రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్‌ను కలిసి తమ సమస్యలను వివరించి, వెంటనే చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి రైతుల వద్దకు చేరుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత రైస్ మిల్లర్లతో మాట్లాడి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే తరుగు తీసుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా తహసీల్దార్ కూడా సంబంధిత అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. సమస్యపై సత్వర స్పందనతో చర్యలు తీసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్, తహసీల్దార్‌లకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాసి పెట్టుకోండి.. విజయ్‌దే విజయం

టీవీకే అధినేత విజయ్ విషయంలో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సంవత్సరం కిందట చెప్పిన జోస్యం నిజమైంది! మొదటిసారి ఎన్నికల బరిలో నిలిచిన టీవీకే తమిళనాడులో రెండు పెద్ద పార్టీల కంటే ఎక్కువ సీట్లు సాధించింది. ఈ ఫలితంపై నిరుడు మార్చిలో ఒక ఇంటర్వ్యూలో ప్రశాంత్ మాట్లాడుతూ..'నాకు అర్థమైనది, డాటా సూచించిన దాని ప్రకారం అతడు(విజయ్) ఒంటరిగా బరిలో దిగితే తమిళనాడును గెలుచుకొనే అవకాశం ఉన్నది. రాబోయే 10-12 నెలలు ఈ పరిస్థితులు అనుకూలంగా ఉండాలి. ఒక రాజకీయ నాయకుడి నుంచి ఆశించే బాధ్యతలను విజయ్ సక్రమంగా నిర్వహించాలి' అని అన్నారు.



## యువత అన్ని రంగాల్లో రాణించాలి

- క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయి
- రూరల్ మండల క్రీడాకారులకు కేసీఆర్ క్రికెట్ కిట్ లను పంపిణీ చేసిన చల్మెడ లక్ష్మినరసింహారావు

**( కవ్వాల సురేందర్, ప్రజా తీర్పు, వేములవాడ) మే 4 :**

యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందు ఉండాలని, క్రీడాకారులను ప్రోత్సహించడానికి కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించామని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు అన్నారు. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో రూరల్ మండలానికి చెందిన 7జట్ల క్రికెట్ క్రీడాకారులకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ కప్ తో క్రికెట్ క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తి పెంపొందడమే కాకుండా గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులు తమ ప్రతిభను చాటారన్నారని కొనియాడారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందున్నారని గుర్తు చేశారు. క్రికెట్ ఏ కాకుండా భవిష్యత్తులో కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ల నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొన్న అన్ని జట్లకు కేటీఆర్ ఆదేశాల మేరకు క్రికెట్ కిట్లను అందజేసి వారికి ప్రోత్సాహంగా ఉండడమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి క్రీడలను ప్రోత్సహించి క్రీడాకారులను వెలికి తీస్తామని తెలిపారు. అనంతరం యువతకు సమాజంలో జరుగుతున్న పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు గోసుకుల రవి, సర్పంచులు జుట్టు నరేష్, షాదుల్లా, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గడ్డం హన్మండ్లు, కటకం మల్లేశం, బాల్ రెడ్డి, పెంద్యాల తిరుపతి, పెంద్యాల శంకర్, జంకె శ్రీనివాస్ రెడ్డి, తంపుల సుమన్, నాయకులు పసుల అంజి,ఉపసర్పంచ్ లు పొన్నం మహేష్, బాల కిషన్, నాయకులు వెంకటేశ్, ప్రవీణ్, సాయి , బాపు రెడ్డి,రమేష్, సంతోష్, ప్రశాంత్ రెడ్డి, శ్రవణ్, రిక్కి తదితరులు ఉన్నారు.



## సనాతన ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత యువతపై ఉంది

- గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి

**కోహెడ , మే4 (ప్రజాతీర్పు)**

కోహెడ మండల కేంద్రంలోని హరిహర క్షేత్రశీలో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ మహా స్వామికి సోమవారం విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. పురోహితులు డాక్టర్ కోహెడ ప్రసాద రావు పూజ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. గవ్వ వంశీధర్ రెడ్డి దంపతులు శ్రీ హనుమాన్ మహాస్వామికి పంచామృత అభిషేకం, మన్యు సూక్త అభిషేకం, షోడష ఉపచార పూజలు, గణపతి పూజ, మంటపారధన, అవధారాలు మంత్ర పుష్పం, మంగళ హారతులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ మాల దారులకు బిక్ష వితరణ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా గవ్వ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ మాల, ఆంజనేయ స్వామి మాలదారణ, హిందూ సంస్కృతిలో భాగమని అన్నారు. ప్రేమ , శాంతి, తోటివారికి సేవచేయాలనే సంకల్పం పెరుగుతుందని ఇలాంటి కార్యక్రమాల వల్ల హిందువుల ఐక్యత పెరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ప్రజలందరూ ఆ ఆంజనేయ స్వామి ఆశీర్వాదముతో సుభిక్షంగా ఉండాలి, ప్రజలందరూ పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో ఈ పూజలు నిర్వహించామని, భవిష్యత్తులో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా విద్యా, వైద్యం ఆధ్యాత్మిక రంగాలలో విస్తృతంగా సేవలందిస్తామని తెలిపారు. ఆహ్వానించగానే వందలాదిమంది హనుమాన్ మాలదారులు, భక్తులు హాజరై కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గవ్వ కిషన్ రెడ్డి వలుస సుభాష్ వేముల వీర స్వామి సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నక్క పరమేశ్వర రెడ్డి హరి రవీందర్ గవ్వ వంశీధర్ రెడ్డి యువసేన అధ్యక్షుడు మహమ్మద్ ఒవైజ్ ఆరె జగదీశ్ వేల్పుల శంకర్ యువసేన సభ్యులు గుగ్గిళ్ల కార్తీక్ భీమ్రెడ్డి జీవన్ రెడ్డి గడిపే సుజిత్ కొనవేణి బాలకిషన్ బుర్ర రమేష్ మాజీ ప్రజా ప్రతినిధులు హనుమాన్ మాలా దారులు పలు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి విజయాలతో పెద్దపల్లిలో బీజేపీ సంబరాలు

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 4:**



అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) విజయాన్ని సాధించిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీజేపీ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నాయి. పట్టణ మరియు మండల శాఖల ఆధ్వర్యంలో స్వీట్లు పంచి, బాణాసంచా పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో సాధించిన విజయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా కొనసాగిన తృణమూల్ కాంగ్రెస్ పాలనకు ముగింపు పలుకుతూ బీజేపీ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నాయకత్వం, అలాగే కార్యకర్తల కృషి ఫలితమే ఈ విజయం అని వ్యాఖ్యానించారు.అస్సాం రాష్ట్రంలో కూడా బీజేపీ తన అధికారాన్ని నిలబెట్టుకోవడం పార్టీ బలాన్ని చాటిందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్డిఎ కూటమి ప్రభావం పెరుగుతూ అనేక రాష్ట్రాల్లో అధికారాన్ని విస్తరించుకుంటోందని తెలిపారు. పుదుచ్చేరి రాష్ట్రంలో కూడా బీజేపీ విజయంతో పార్టీకి మరింత ఉత్సాహం లభించిందన్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కూడా బీజేపీ విజయకేతనం ఎగరవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు మరింత కృషి చేసి రాష్ట్రంలో అధికారాన్ని సాధించేందుకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సర్పంచ్ వెల్పుల రమేష్, శిలారపు పర్వతాలు, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, వోల్ల తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, ప్రధాన కార్యదర్శులు గుడ్ల సతీష్, బోలవేన సురేందర్, పదాల శ్రీధర్, గాదసి సతీష్, పోగుల రాజు, వేణు, ముంజ రాజేంద్రప్రసాద్, పూరెల్ల రాజేశం, వంశీ, శివ, సాయి కుమార్, వినయ్, పదాల శ్రీను, కొమురయ్య, రాజేష్, సతీష్, రమేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## పశ్చిమ బెంగాల్ లో బిజెపి గెలుపు చారిత్రాత్మక విజయం

### బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్

**సిద్దిపేటజిల్లా మే 5 (ప్రజా తీర్పు ప్రతినిధి):**

2026 అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్, అస్సాం, పాండిచ్చేరి రాష్ట్రాల్లో బిజెపి చారిత్రాత్మక విజయం సాధించిందని సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ సంతోషం వ్యక్తం చేశారు.5 రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బిజెపి మంచి ఫలితాలు రాబట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సోమవారం పార్టీ నాయకులతో కలిసి పాత బస్టాండ్ వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది అభివృద్ధి ఆధారిత రాజకీయాలకు,ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు.కేరళం, తమిళనాడులో కూడా బిజెపి ఓటు శాతం పెంచుకొని సీట్లు గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయాలు భయపెట్టే రాజకీయాల నుండి నమ్మకం,అభివృద్ధి వైపు మలుపు అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి మెజార్టీ సీట్లు గెలిచి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్, గుండ్ల జనార్ధన్,ా కమ్మసరం సంతోష్, చెంది సత్యనారాయణ, తాటికొండ శ్రీనివాస్, గందె సంతోష్, పవన్, మహేందర్, గణేష్, కరుణాకర్, యాదగిరి, వెంకట్రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ ఆకాశవాణి కేంద్రాన్ని అభివృద్ధి చేయాలి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 4**

కరీంనగర్ ఆకాశవాణి ( ఆల్ ఇండియా రేడియో ) కేంద్రాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని స్థానిక నివాసులు, కళాకారులు, రచయితలు అయిన శరత్ సాహితీ కళా స్రవంతి కరీంనగర్ అధ్యక్ష కార్యదర్శులు సబ్బని లక్ష్మీనారాయణ, సంకేపల్లి నాగేంద్ర శర్మ, శ్రీ అరబిందో సొసైటీ కరీంనగర్ సెంటర్ అధ్యక్షులు కోల అన్నారెడ్డి, ఉప్పల రామేశం, విశ్రాంత ఉపాధ్యాయులు, కవి మిత్రులు వెల్మల జైపాల్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వారు సోమవారం కరీంనగర్ ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రస్తుతం కరీంనగర్ ఆకాశవాణి కేంద్రంలో ప్రోగ్రామ్ రూపకల్పన, రికార్డింగ్‌కు తగిన సదుపాయాలు లేవని, దీనివల్ల స్థానిక ప్రతిభకు అవకాశాలు తగ్గుతున్నాయని వారు పేర్కొన్నారు. వ్యవసాయాధారిత ప్రాంతమైన కరీంనగర్‌లో రైతులకు రేడియో కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం కేంద్రాల సరసన కరీంనగర్ కేంద్రాన్ని కూడా అభివృద్ధి చేసి, హైపవర్ ట్రాన్స్‌మిషన్ సెంటర్‌గా మార్పు చేయడంతో పాటు ప్రోగ్రామ్ రూపకల్పన, రికార్డింగ్ స్టూడియోలు తగిన సిబ్బందితో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ చర్య ప్రాంతీయ సంస్కృతిని ప్రోత్సహించి ప్రజా ప్రసార సేవలను బలోపేతం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ విషయమై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై బండి సంజయ్ కుమార్ తగిన చర్యలు తీసుకోవడానికి తోడ్పడగలనని సానుకూలంగా స్పందించారు.

# అంకితభావం కలిగిన ఉద్యోగుల సేవలు చిరస్మరణీయం...

- సైకిల్ పై వెళుతూ జిపివో శ్రీనివాస్ రెవెన్యూ సేవల నిర్వహణ...

**చిగురుమామిడి, మే 04 (ప్రజా తీర్పు)**



ప్రజా సేవ పట్ల అంకిత భావం నిబద్ధత కలిగిన ప్రభుత్వ ఉద్యోగుల సేవలు ప్రజా క్షేత్రంలో ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. ఇక వివిధ ప్రభుత్వ శాఖలు కార్యాలయాల్లో పనిచేసే అధికారులు సిబ్బంది అయితే అధికారం ఉందనే నెపంతో ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకునే పరిస్థితులు చాలానే చూస్తున్నాం. కార్యాలయంలో ఉండి కూడా అంకిత భావం మరచి ప్రజల పట్ల దురుసైన ప్రవర్తన చూపిస్తారు కొందరు అధికారులు. ఇక రెవెన్యూ అధికారులు, సిబ్బందైతే వివిధ భూ సమస్యలు, రిజిస్ట్రేషన్లు, వివిధ దరఖాస్తులు చేసుకున్న ప్రజలను నానావిధాలుగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారనే మచ్చ అపోహ చాలానే ఉంది. కానీ అందుకు భిన్నంగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ జీపివో శ్రీనివాస్ విధులను నిర్వర్తిస్తున్నాడు, ఉద్యోగం పట్ల బాధ్యత అంకిత భావంతో పనిచేస్తున్నాడు. అసలే ఎండలు ఉగ్రరూపం దాల్చుతుండగా అయినా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ భూ సమస్యలు, ఆర్ఓఆర్ దరఖాస్తుల పరిశీలన, వివిధ రెవెన్యూ సేవలను విధుల్లో భాగంగా అందిస్తున్నాడు. ఈ క్రమంలో తన ద్విచక్ర మోటార్ వాహనం పాడైనప్పటికి పై అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో వివిధ దరఖాస్తులు చేసుకున్న ప్రజల భూ సమస్యల సర్వేను ప్రజలకు అందుబాటులో ఉంటూ దగ్గరలో ఉన్న ద్విచక్ర సైకిల్ వాహనం సహాయంతో మోకా మీదికి నేరుగా వెళుతూ గ్రామస్తులకు రైతులకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం ఆర్ఓఆర్ నోటీసు పత్రాలను ఎండ తీవ్రతలో కూడా గ్రామ రైతులకు అందిస్తుండగా గ్రామస్తులు జిపివో శ్రీనివాస్ సేవలను గుర్తించి అభినందిస్తున్నారు. జిపివో శ్రీనివాస్ స్వగ్రామం బెజ్జంకి మండలం వీరాపూర్ కాగా అంతకు ముందు సిద్ధిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేశాడు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో గత ఏడాది సెప్టెంబర్ నెల మాసంలో జిపివో ఉద్యోగం సాధించి చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ జిపివోగా విధులు నిర్వహిస్తు అప్పటి నుండి గ్రామస్తులకు అందుబాటులో విధులు నిర్వహిస్తున్నాడు.



# బోయినిపేటలో నీటి వసతి కోసం ప్రత్యేక చర్యలు

మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

**మంథని, మే 04 (ప్రజాతీర్పు)**

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా మంథని పట్టణంలోని బోయినిపేటలో లక్ష్మీదేవర దేవాలయం వద్ద సింటెక్స్ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమం మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత నిర్వహించారు. కార్యక్రమం అనంతరం మున్సిపల్ చైర్మన్‌ను స్థానిక కౌన్సిలర్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రజలకు నీటి కొరత లేకుండా ఉండేందుకు అవసరమైన నివారణ చర్యలు చేపట్టామని, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు నూకల కమల్, పెంటరి రాజు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కోల్ ఇండియా డే వేడుకలు



**(దండే భూమన్న, ప్రజా తీర్పు మంచిర్యాల)మే 04**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బొగ్గు గాని కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి కన్న ముందు సింగరేణి తల్లి ఒడిలో 30 నుండి 35 సంవత్సరాలు వివిధ రంగాల్లో విధులు నిర్వహించి మృత్యోగృహ లాంటి బొగ్గు గనుల్లో తమ రక్తాన్ని చెమటకా మార్చి కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పీకల లోతు నష్టాల్లో కూరుకుపోయిన సింగరేణి కంపెనీని సిక్కు ఇండస్ట్రీగా పరిగణించి బిఐఎఫ్ ఆర్ చేతుల్లోకి పోయిన సింగరేణి సంస్థను కార్మికులు ఎంతో కష్టపడి శ్రమా పడి నష్టాల బారి నుండి సింగరేణి కంపెనీని లాభాల బాటలోకి తీసుకొచ్చి బాయిలో వివిధ రంగాలలో నైపుణ్యం ప్రదర్శించి సింగరేణి సంస్థ నుండి పదవి విరమణ పొందిన పలువురు సింగరేణి విశ్రాంత ఉద్యోగులను కోల్ ఇండియా డే సందర్భంగా పూలబోకెలు అందజేసి శాలువాలతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేసినారు ఈ సందర్భంగా పలువురు సింగరేణి విశ్రాంత సంఘం నాయకులు మాట్లాడుతూ 1952 మే 4న భారత పార్లమెంటులో కోల్ మైన్స్ యాక్ట్ 1952ను ఆమోదించినారని బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమం కోసం ఈ చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని పేర్కొన్నారు అందుకే ప్రతి సంవత్సరం మే 4న దేశవ్యాప్తంగా బొగ్గు గాని కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారని అన్నారు అదేవిధంగా బొగ్గు గాని పుట్టినరోజె మే 4వ తేదీకి బొగ్గు గని చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం ఉన్నదని 1774లో జార్ఖండ్ లోని రాంచీ దేశంలోనే మొదటి బొగ్గు గాని ఏర్పాటు అయినదని ఆ రోజే బొగ్గు గాని కార్మికుడు పుట్టినట్టుగా భావిస్తారని దీంతో ఆ రోజుకు గుర్తుగా గని కార్మికులు స్మరించుకుంటారని పేర్కొన్నారు ఈ సందర్భంగా అందరికీ బొగ్గు గాని కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు అదేవిధంగా భారత దేశ ఆర్థిక వ్యవస్థలో బొగ్గు కీలకపాత్ర పోషిస్తుందని విద్యుత్తు ఉత్పత్తిలో ఇప్పటికీ బొగ్గు ప్రధాన వనరుగా కొనసాగుతుందని ఈ నేపథ్యంలో బొగ్గుగని కార్మికుల శ్రమలేకుండా దేశ అభివృద్ధి అసంపూర్తిగా మిగులుతుందని అయితే ఈ వాస్తవాన్ని గుర్తించడంలో సమాజం మరియు పాలక వర్గాలు జాతీయ యూనియన్లు విఫలమవుతున్నాయని పేర్కొన్నారు కోల్ మైండ్స్ డే సందర్భంగా కేవలం స్మరణలతో ఆగిపోకుండా కార్మికులు, విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి యూనియన్లు, ప్రభుత్వాలు రాజకీయ నాయకులు కృషి చేయాలని పేర్కొన్నారు దేశ ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతున్న బొగ్గు గాని మరియు విశ్రాంత ఉద్యోగులకు ఆత్మగౌరవంతో బతికే విధంగా 50 శాతం కరువు భత్యంతో కూడిన పెన్షన్ పెంచాలని ఉచితంగానే కార్పొరేట్ వైద్య సౌకర్యాలు కల్పించాలని 2016 నుండి పెరిగిన గ్రాడ్యుటి సీలింగ్ 20 లక్షలు చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం కోల్ ఇండియా డే రోజున యావత్ కార్మికులందరూ పోరాడుదాం అని ప్రతిజ్ఞ చేయాలని పేర్కొన్నారు



# ఉత్పత్తిదారుడు ఎంత ముఖ్యమో వినియోగదారుడు అంతే ముఖ్యము

**చిగురుమామిడి, మే 04 (ప్రజా తీర్పు)**

పాల ఉత్పత్తిదారుడు ఎంత ముఖ్యమో వినియోగదారుడు కూడా అంతే ముఖ్యమని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు అన్నారు. సోమవారం చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో కరీంనగర్ డైరీ అనుబంధ సంస్థ పాల ఉత్పత్తిదారుల సంస్థ నూతన భవన ప్రారంభోత్సవాన్ని నవాబుపేట పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, పాడి రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ పాడి రైతులు ఆవేశంతో కాకుండా ఆలోచనతో మెదులుతూ ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. పాడి రైతులు ప్రయివేట్ డైరీలను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రయివేట్ యాజమాన్యాలు రైతు సంక్షేమాన్ని గురించి పట్టించుకోవన్నారు. వారు కేవలం ఆర్థికాభివృద్ధి దిశగా మాత్రమే కొనసాగుతారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేడు కరీంనగర్ డైరీ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారుల మన్ననలను పొందుతూ అగ్రస్థానంలో కొనసాగుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం దూరదృష్టితో ఆలోచిస్తూ నడుస్తుందన్నారు. గ్రామంలో పాల ఉత్పత్తిదారుల అనుబంధ సంస్థ 1990లో ప్రారంభించి పాడి రైతుల సహకారంతో నేటి వరకు కొనసాగుతుందన్నారు. పాల ఉత్పత్తిదారులకు సమస్యలు తలెత్తుతే సంస్థ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం చేసుకోవడానికి ఆస్కారం ఉందన్నారు. కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సంస్థ పాడి రైతులకు సంక్షేమ కార్యక్రమాలు కళ్యాణమస్తు, పాడి రైతు భరోసా పథకం, రైతు పిల్లలకు స్కాలర్షిప్, పశుగ్రాసం పారితోషకం, పాల నిధి వంటి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. కాబట్టి పాల ఉత్పత్తిదారులు ప్రయివేటు డైరీలను ఆశ్రయించి నష్టపోవద్దని సూచించారు. కరీంనగర్ డైరీ లిమిటెడ్ సంస్థ పాల ఉత్పత్తిదారుల అందరి సహకారంతో కొనసాగుతున్న సంస్థ అన్నారు. ఈ కార్యక్రమంలో డైరీ బోర్డు డైరెక్టర్ అంతం సత్యనారాయణ రెడ్డి, హుస్నాబాద్ ఏరియా మేనేజర్ చింతపూల నాగయ్య, పిఅండ్ఐ కె శ్రీనివాస్ రెడ్డి, రూట్ సూపర్వైజర్ సీత రవి, అగ్రహారం మేనేజర్ రవీందర్, వెటర్నరీ అసిస్టెంట్ సురేష్, నవాబుపేట పాల ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి కుంబం శ్రీనివాస్, డైరెక్టర్లు ఇనుగాల నిరంజన్ రెడ్డి, గుళ్ళ నాగరాజు, పోతరవేణి రాజయ్య, కాశవేణి రాజయ్య, పిల్లి ప్రశాంత్, సంది రాం రెడ్డి, మంద రవీందర్, గుళ్ళ రవి, మర్రి ఐలయ్య, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, బిఎస్పీ నియోజకవర్గ నాయకుడు బోయిని బాబు, ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సతీష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బోయిని విజయ్ కుమార్ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ గెలుస్తాడంటే నవ్వారు

తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో విజయ్ సారథ్యంలోని టీవీకే గెలుస్తుందని తాము అంచనా వేస్తే రాజకీయ పండితులు, పరిశీలకులు, ఇతర పోలింగ్ ఏజెన్సీల నిర్వాహకులు తమను చూసి నవ్వారని.. కానీ ఇప్పుడు తాము చెప్పిందే నిజమైందని యాక్సిస్ మై ఇండియా అధినేత ప్రదీప్ గుప్తా అన్నారు. ఎన్నికల ఫలితాలపై సోమవారం ఎన్డీటీవీతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. యాక్సిస్ మై ఇండియా సంస్థ ఒక్కటే టీవీకే 98-120 సీట్లు గెలవొచ్చని ఎగ్జిట్ పోల్స్‌లో అంచనా వేసింది. 'దేశమంతటా మేం చెప్పింది నమ్మలేదు. కానీ ఇది డాటా సైన్స్ సాధించిన విజయం. మిగతా వాళ్లకి, మాకు తేడా ఏంటంటే మేం అన్ని స్థానాల్లో అన్ని వేళల్లోనూ ఓటర్ల నాడి తెలుసుకొంటాం' అని ప్రదీప్ అన్నారు. టీవీకేకు వచ్చిన ఓట్ల శాతం కూడా తమ అంచనాలతో సరిపోయిందని ఆయన తెలిపారు.



# రాబోయే వారం రోజుల్లో జిల్లాలో అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

**సిద్దిపేట జిల్లా మే 4(ప్రజా తీర్పు ప్రతినిధి,):**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2025-26 యాసంగి సీజన్‌కు సంబంధించి జిల్లాలో 427 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో సుమారు 350 కేంద్రాల్లో ఇప్పటికే కొనుగోలు ప్రక్రియ ప్రారంభించినట్లు వెల్లడించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాబోయే వారంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా, కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించే సమయంలో కూడా టార్పాలిన్‌లను వినియోగించా లని తెలిపారు ప్యాక్స్ కేంద్రాల్లో మెజ్ (మొక్కజొన్న) కొనుగోలు చేపట్టాల్సి ఉందని, ఇందుకు సంబంధించి ఇప్పటికే 10 వేల గన్ని బ్యాగులు సరఫరా చేసినట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి మరిన్ని గన్ని బ్యాగులను కూడా అందజేస్తామని పేర్కొన్నారు. గత యాసంగిలో జిల్లాలో 3 లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని. ఈ సారి దాదాపు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. ఇప్పటికే సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సమీపంలోని రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని, దూర ప్రాంతాలకు కూడా అవసరాన్ని బట్టి రవాణా సదుపాయాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

# మేడ్చల్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఉచిత సీట్లు అమలు చేయాలి

**(వినోద్, ప్రజా తీర్పు,?మేడ్చల్ జిల్లా) మే 04**



విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు కేటాయించాల్సిన 25 శాతం ఉచిత విద్యా కోటాను వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో సదరు విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేస్తామని మేడ్చల్ జిల్లా జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో తెలంగాణ 2బి హెచ్ కె జేఏసీ సభ్యులు జాయింట్ కలెక్టర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ?జేఏసీ సభ్యుల విన్నపం: ప్రభుత్వ ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తమకు కేటాయించిన ఇళ్లలోకి చేరుకున్నారని, అయితే ఆ ప్రాంతాల చుట్టుపక్కల కేవలం ప్రైవేట్ పాఠశాలలే ఉన్నాయని జేఏసీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారుల పిల్లలకు విద్యా హక్కు చట్టం (ఔజు) ప్రకారం ఉచిత ప్రవేశాలు కల్పించాలని వారు కోరారు. ?జాయింట్ కలెక్టర్ ఆగ్రహం: ఈ విషయంపై జాయింట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్ స్పందిస్తూ.. జిల్లాలో విద్యా హక్కు చట్టం అమలు తీరుపై జిల్లా విద్యాశాఖాధికారిని (డి ఈ ఓ ) వివరణ కోరారు. జిల్లాలో ఈ చట్టం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని తెలుసుకున్న ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించని ప్రైవేట్ పాఠశాలల లైసెన్స్‌లను రద్దు చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ?ఈ కార్యక్రమంలో తెలంగాణ 2బి హెచ్ కె జేఏసీ ముఖ్య సభ్యులు మరియు బాధితులు పాల్గొన్నారు.

# సిద్ధిపేటలో నాసిరకం పనులు

- మైత్రి వనం వద్ద సీసీ రోడ్లపై స్థానికుల ఆగ్రహం

**సిద్దిపేట మే 4(ప్రజా తీర్పు ప్రతినిధి )**







సిద్ధిపేట పట్టణంలో అభివృద్ధి పనుల నాణ్యతపై మళ్లీ ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా మైత్రి వనం పరిధిలోని భవాని నగర్--2 ప్రాంతంలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణం తీవ్ర విమర్శలకు గురవుతోంది. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు నిర్వహిస్తున్నాడని, సంబంధిత అధికారులు పర్యవేక్షణలో పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిమెంట్, ఇసుక, కాంక్రీట్ మిశ్రమం సరైన నిష్పత్తిలో కలపకుండానే పనులు జరుగుతున్నాయని, దీంతో రోడ్ల స్థిరత్వంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పనులు పూర్తి కాకముందే కొన్ని ప్రాంతాల్లో పగుళ్లు కనిపిస్తున్నాయని కూడా నివాసితులు చెబుతున్నారు. మరోవైపు, మున్సిపల్ ూజు అధికారులు పనుల పర్యవేక్షణ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాంట్రాక్టర్ల పనితీరును పరిశీలించకుండా వదిలేయడం వల్ల నాసిరకం నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. "ప్రజల డబ్బుతో చేసే పనుల్లో ఇలాంటి నిర్లక్ష్యం ఎందుకు?" అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, జరుగుతున్న పనులపై సమగ్ర విచారణ చేపట్టి, నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# దోపిడీ జరిగిన జువెలరి షాపును సందరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 4**



కరీంనగర్లో దోపిడీకు గురైన జువెలరీ షాపును ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. ఘటన స్థలాన్ని పరిశీలించి,బాధితులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యులు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం,కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొన్నారు.నగరంలోని పిఎంజె జువెలరీ షాపులో ఆదివారం దోపిడీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, సిబ్బందిని, పోలీసులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు, బాధితులకు సరైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పిఎంజే జ్యువెలరీ షాపులో నిన్న దుండగులు జరిపిన కాల్పుల్లో జువెల్లరీ సిబ్బంది గాయపడటం దురదృష్టకరం, ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకోవడం జరిగిందని, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు నగరానికి తరలిస్తామని, దొంగలను ఎదిరించి పోరాడిన సిబ్బందికి మనోధైర్యం ఇవ్వడం పోయి బిఆర్ఎస్ పార్టీకి చెందిన గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డిలు దీన్ని కూడా రాజకీయ కోణంలో చూస్తూ మాట్లాడుతున్నారని, పోలీస్ శాఖ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారని, దీన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు దొంగలను పట్టించడానికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం పోయి వ్యంగంగా మాట్లాడుతున్నారు. ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి డ్రగ్స్, పబ్బు కల్చర్, గంజాయి లాంటి వాటిపై ఈగల్ ను తీసుకువచ్చి ఉక్కు పాదం మోపారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వామన్ రావు దంపతులను నడిరోడ్డుపై చంపిన దిక్కులేదు, దిశాలాంటి ఎన్నో కేసులు జరిగినట్టు పేర్కొన్నారు. పిఎంజె సంఘటన కేసులో పోలీసులకు సమాచారం వచ్చిన 5 నుండి 10 నిమిషాల్లో ఘటన స్థలానికి చేరుకొని వెంటనే సిసి ఫుటేజ్ చూసి తగిన చర్యలు చేపడుతూ, పలు పోలీసు బృందాలను నలుదిక్కుల పంపడం జరిగిందని పేర్కొన్నారు. దుండగులను తప్పకుండా పట్టుకొని, నగలను రికవరీ చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్టీసీ సమ్మెను ప్రభుత్వం మూడు రోజుల్లో విరమింప చేస్తే బిఆర్ఎస్ పార్టీ వాళ్లు తట్టుకోలేకపోతున్నారని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బందిపోటు దొంగలను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశాలు ఇచ్చారని త్వరలోనే పోలీసులు వారిని పట్టుకుంటారని అన్నారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ నిన్న పిఎంజే జ్యువెలరీ షాపులో బందిపోటు దొంగలు సొత్తును దోచుకు వెళ్లే క్రమంలో సిబ్బందిపై కాల్పులు జరపడం చాలా బాధాకరం, విచారకరం అన్నారు. ఇలాంటి సమయంలో పార్టీలు సంయమనంగా ఉండి బాధితులకు అండగా ఉండాల్సింది పోయి, బాధ్యతగల ప్రతిపక్ష పార్టీకి చెందిన బిఆర్ఎస్ శాసనసభ్యులు ప్రజలను ఆందోళనకు గురి చేసేలా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి అనేక సంఘటనలు, దిశలాంటి సంఘటనలు, హైదరాబాద్ నడి బొడ్డున జ్యువెలరీ షాపులో దొంగతనం కావచ్చు, మంథని లో న్యాయవాదులైన వామన్ రావు దంపతులను అతి దారుణంగా నరికి చంపడం లాంటి ఎన్నో సంఘటనలు జరిగిన, మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సంయమనం పాటించి పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చి నామే తప్ప,ఏనాడు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసిన సందర్భాలు లేవని అన్నారు. నిన్న జరిగిన సంఘటన దురదృష్టకరమే, ఇలా జరుగుతుందని ఎవరు ఊహించలేదు, పోలీసు యంత్రాంగం చాలా చురుకుగా పనిచేస్తుంది, సంఘటన జరిగిన పది నిమిషాల్లో పోలీసులు అక్కడికి చేరుకొని దొంగలను పట్టుకునే పనిలో ఉన్నారు, ఏ ఒక్కరిని కూడా ప్రాణాపాయం జరగకుండా కాపాడినారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పది నిమిషాలకు ఒకసారి మానిటరింగ్ చేస్తూ గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, దోపిడీ దొంగలను పట్టుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్ ప్రజలు ఆందోళన చెందేలా రెచ్చగొట్ట వ్యాఖ్యలు చేస్తున్నారు, గంగుల కమలాకర్ ల్యాండ్, సాండ్, మైన్, వైన్, లాంటి అక్రమాలు అందరికీ తెలిసినవే అన్నారు. కౌశిక్ రెడ్డి క్వారీ యజమానిని బెదిరించి ఎలా డబ్బులు దండుకున్నాడో అందరికీ తెలుసని, హైదరాబాదులో ఎందరినో బెదిరించి డబ్బులు వసూలు చేసిండని పేర్కొన్నారు. పిచ్చి, పిచ్చి ప్రేలాపనలు బంద్ చేయాలని, రాజకీయాలు చేయడానికి ఇలాంటి సంఘటనలను వాడుకోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, ఇంకోసారి ఇలాంటి పిచ్చి కూతలు కూస్తే మా కార్యకర్తలు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పోలీసులు నిద్రాహారాలు మాని దొంగల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు దోపిడీ దొంగలు ఎక్కడ కనిపించినా కూడా పోలీసులకు సమాచారం ఇచ్చి దొంగలను పట్టించాలని అన్నారు.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పీఎంజే జ్యువెల్లరీ ఘటనలో పోలీసులకు సమాచారం వచ్చిన వెంటనే ఘటన స్థలానికి చేరుకొని ట్రేస్ చేస్తూ దొంగల కోసం గాలిస్తున్నారని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి ది నోర, మోరా, నోటికి ఏది వస్తే అది మాట్లాడుతుండు, సిపి సమర్థవంతంగా పనిచేయడం వల్లనే క్లూస్ టీం రంగంలోకి దిగి, పోలీసు బృందాలను వివిధ రాష్ట్రాలకు పంపడం జరిగిందని అన్నారు. ఈ సంఘటనకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని గంగుల కమలాకర్ అంటున్నారు, ఇదేం అంతర్జాతీయ సమస్య కాదు, మీ హయాంలో ఆంధ్రాబ్యాంక్, మనప్పురం ఇంకా ఎన్నో బ్యాంకుల్లో దోపిడీ, దొంగతనాలు జరిగినాయని అవి మరిచిపోవద్దని అన్నారు. బిఆర్ఎస్ వారు అవాకులు చెవాకులు పేలి, ముఖ్యమంత్రిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మంచిది కాదని, కౌశిక్ రెడ్డి గంగుల కమలాకర్ కు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండున్నర సంవత్సరాల కాలంలో లా అండ్ ఆర్డర్ ను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎలాంటి అరాచకాలు లేకుండా పాలన సాగిస్తుందని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తూ, వారు త్వరగా కోలుకోవాలని అన్నారు. సంఘటన స్థలానికి వెళ్లి, గాయపడిన వారిని పరామర్శించిన నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి కొరివి అరుణ్ కుమార్ పులి కృష్ణ, కుంభాల రాజు కుమార్ జేడి రమేష్, తదితరులు ఉన్నారు.




## ఆశ్రమ పిల్లలకు ఆనంద వేళ: మహిళ సేవా హృదయం

**ఖానాపూర్,మే 4(ప్రజా తీర్పు ప్రతినిధి):**

ఆశ్రమం పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చిందించే అరుదైన సంఘటన నిర్మల్ జిల్లాలో చోటుచేసుకుంది.నిర్మల్ జిల్లా ఖానాపూర్ వాస్తవ్యురాలైన గోలి మాధవి తన స్నేహితురాల్ల సహకారంతో నిజామాబాద్ జిల్లా బాల్కొండ లోని ఆశ్రమంలో ఉండే చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు చూడాలని ఒక మంచి ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో ఆ పిల్లలను నిర్మల్ జిల్లా కేంద్ర సమీపంలో గల నిర్మల్ వాటర్ ల్యాండ్ కు తీసుకెళ్ళింది,దీంతో పిల్లలు ఆనంద భరితమైన రోజును గడిపారు.ఆటలు,నీటి సరదాలతో పిల్లలు ఉత్సాహంగా గడిపారు.వారి నవ్వులు సంతోషం చూసిన మాధవి తాను చేసిన చిన్న సహాయం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో సేవాభావం పెంపొందాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## పెద్ద హనుమాన్ జయంతి ఆహ్వానం..

- మంత్రి అడ్లూరికి ఆహ్వాన పత్రిక అందజేస్తాం ఆలయ అర్చకులు..

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే04**



ప్రముఖ పుణ్య క్షేత్రమైన జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి పెద్ద జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి కొండగట్టు దేవాలయ అర్చకులు ఆలయ అధికారులు ఆహ్వాన పత్రికను సోమవారం హైదరాబాద్ లో అందజేశారు. పెద్ద హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించాలని జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తులకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని తక్కువ సమయంలో దర్శనమయ్యే విధంగా ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను మంత్రి ఆదేశించారు.

## రోడ్డు అడ్డంగా బండరాయి, జెండా గద్దె నిర్మాణం

### అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**రామడుగు, మే 04 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామంలో తమ ఇంటి దారిలో రాకపోకలకు అడ్డుగా బండరాయి, జెండా గద్దె నిర్మించడంతో తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతున్నాయని బాధితుడు కర్ర వెంకటరాం రెడ్డి ఆరోపించారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో, సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించినట్టు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, గోపాల్‌రావుపేట సర్పంచ్ ఎడవెల్లి వనజ భర్త, మాజీ ఎంపీటీసీ అయిన నరేందర్ రెడ్డి వారి కుమారుడితో కలిసి కావాలనే రహదారికి అడ్డుగా పెద్ద బండరాయి మరియు జెండా గద్దెను నిర్మించి ఇబ్బంది పెడుతున్నారని, దీంతో తమ వాహనాలు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. ఈ అంశంపై ఇప్పటికే గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీఓ శ్రవణ్, ఎంపీడీఓ, డీపీఓ మరియు రామడుగు ఎస్ఐలకు సమాచారం ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. అధికారుల నిర్లక్ష్య ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేసిన వెంకటరాం రెడ్డి, సమస్యను వెంటనే పరిష్కరించి రహదారిని స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

## పంట మార్పిడి,సేంద్రీయ సాగు పద్ధతి ద్వారా పంటలు సాగు చేయాలి

**చిగురుమామిడి, మే 04 ప్రజా తీర్పు**



రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించాలని,దీని ద్వారా నేల సారవంతత పెరుగుతుందని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర కరీంనగర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ కె. మదన్ మోహన్ రెడ్డి సూచించారు.యూరియా వినియోగం,సేంద్రీయ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో చిన్న ముల్కనూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో రైతులకు వివిధ పంటల సాగు పద్ధతులు,నేల ఆరోగ్యం మెరుగుపరచడం,సేంద్రీయ ఎరువుల వినియోగం వంటి అంశాలపై వివరించారు.రైతులు నిరంతరం ఒకే పంట వేయడం వల్ల నేలలో పోషకాలు తగ్గిపోతాయని,పంట మార్పిడి ద్వారా ఆ లోటును భర్తీ చేయవచ్చని తెలిపారు.పంటల ఎంపికలో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు,ముఖ్యంగా యూరియా వాడకాన్ని తగ్గించి సేంద్రీయ పద్ధతిలో పంటలను పండించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ భారతమ్మ కొమురయ్య మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తూ మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తూ అధిక లాభాలు పొందాలని సూచించారు.శాస్త్రవేత్తలు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు,రైతులకు పంటల మార్పిడి విధానం వల్ల లభించే లాభాలను వివరించారు.అదనంగా, పంటల సాగులో ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా దిగుబడులు పెంచుకోవచ్చని సూచించారు.99 రోజుల ప్రజాపాలన ఉత్సవాలలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో సాయిల్ హెల్త్ కార్డ్ లను రైతులకు అందజేశారు.మండల వ్యవసాయ అధికారి టీ పున్నం చందర్ మట్టి నమూనా సేకరణ విధానాన్ని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి.వెంకటేష్ గౌడ్,విత్తన ధృవీకరణ అధికారిపి.నవీన్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణయ్,రైతులు పాల్గొన్నారు.

# గేమ్ ఛేంజర్ కాదు...తెలంగాణ లూటర్

- అభివృద్ధి, జాతీయవాదానికి ప్రజలు పట్టం కట్టారు
- రేవంత్, కేటీఆర్ లపై విరుచుకుపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 4**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గేమ్ ఛేంజర్ కాదని, తెలంగాణ లూటర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. తెలంగాణ సొమ్మును దోచుకుని కేరళ ఎన్నికల్లో ఖర్చు చేశారని మండిపడ్డారు. రేవంత్ గేమ్ ఛేంజర్ అయితే... తమిళనాడు, పుదుచ్చేరి, అసోం రాష్ట్రాల్లోనూ ప్రచారం చేశారు కదా? అక్కడెందుకు గెలవలేదు?అని ప్రశ్నించారు. రేవంత్ గేమ్ ఛేంజర్ అయితే రాహుల్ గాంధీ పప్పు సుద్దేనా? అని ఎద్దేవా చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ 3 రాష్ట్రాల్లో గెలవడంపట్ల సంతోషం వ్యక్తం చేసిన బండి సంజయ్ ఇది త్రిమూర్తుల (మోదీ, అమిత్ షా, నితిన్ నబిన్) విజయమని అభివర్ణించారు. కాందిశీకుల భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కుమ్మక్కయ్యారని, త్వరలో ఆధారాలను బయటపెడతానంటూ మాజీమంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా తీవ్రంగా స్పందించారు. “కేటీఆర్ 48 గంటలు టైమిస్తున్నా. నువ్వు మనిషివైతే ఆధారాలను బయటపెట్టు. లేకుంటే నువ్వు చీమకంటే హీనమైన వాడివని ఊరూవాడా ప్రచారం చేస్తా. నిన్ను కరీంనగర్ లో అడుగుపెట్టనీయబోను”అని సవాల్ విసిరారు. కేటీఆర్ కు దమ్ముంటే... బండి సంజయ్, కేటీఆర్ ఆస్తులపై విచారణ జరిపించేందుకు సిద్ధం కావాలని అన్నారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై స్పందించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ కూటమి అస్సాం, బెంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాల్లో విజయం సాధించడం సంతోషం. బీజేపీ సైద్ధాంతిక విజయమిది. అభివృద్ధి, జాతీయవాదానికి ఓటేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు. మోదీపట్ల ప్రజల నమ్మకం మరింత పెరిగిందనడానికి ఫలితాలే నిదర్శనం. డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మి ఓట్లేశారు. మోదీ, అమిత్ షా, నితిన్ త్రిమూర్తులు. ఇది త్రిమూర్తుల విజయం. 3 రాష్ట్రాల విజయం బీజేపీ కార్యకర్తలందరికీ స్ఫూర్తిదాయకం. కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యానికి ఈ ఫలితాలు దోహదం. అస్సాంలో ఆత్మగౌరవం గెలిచింది. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం చేస్తున్న కృషికి నిలువెత్తు నిదర్శనం. హిమంత బిశ్వశర్మపై కాంగ్రెస్ విష ప్రచారం చేసినా కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోయింది. పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమికి గతంకంటే ఎక్కువ సీట్లతో అధికారం చేపట్టబోతోందని పేర్కొన్నారు. బెంగాల్ లో 200 సీట్లకుపైగా ఆధిక్యంలో బీజేపీ కొనసాగుతుండటం సంతోషం. బంగ్లాదేశ్ నుండి వచ్చిన చొరబాటుదారులతో గెలవాలని టీఎంసీ చూసింది. బీజేపీ కార్యకర్తలపై దాడులు చేశారు, వాళ్ల ఇండ్లను ధ్వంసం చేశారు, కేంద్ర హోంమంత్రిని గూండా అని దుష్ప్రచారం చేశారు. టీఎంసీ ఎన్ని అరాచకాలు చేసినా దాడులను ఎదుర్కొని పోరాడిన బీజేపీ కార్యకర్తల త్యాగాలు ఫలించాయి. రాష్ట్రపతి, ప్రధానిని అవమానించిన టీఎంసీని అక్కడి ప్రజలు



చీత్కరించారు. మమతా బెనర్జీ మళ్లీ గెలుస్తుందని విశ్లేషకులు వేసిన అంచనాలన్నీ పటాపంచల య్యాయి. జై బంగ్లా, జై శ్రీరాం నినాదాలు ఫలించాయి. అందరి అంచనాలు తారుమారు చేస్తూ హిందూ ఓటు బ్యాంకు ఏకమై బీజేపీని గెలిపించాయి. తమిళనాడు ఎన్నికల్లో గెలిచేందుకు ఉత్తరాది, దక్షిణాది అంటూ దేశాన్ని చీల్చే కుట్రలు చేశారు. స్టాలిన్, రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా అక్కడి ప్రజలు చెంప చెళ్లుమన్పించారు. చివరకు స్టాలిన్ పోటీ చేసిన చోట కూడా ఓడించారు. కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోయింది. దేశాన్ని విభజించాలనుకుంటే ఏ విధంగా గుణపాఠం చెబుతారో తమిళనాడు ప్రజలు నిరూపించారు. కేరళలో కాంగ్రెస్ గెలిచినా ఇండీ కూటమి నిలువునా చీలిపోయింది. కేరళలో సీపీఎం, కాంగ్రెస్ మధ్య యుద్ధం జరిగింది. బెంగాల్ లో టీఎంసీ, కాంగ్రెస్ మధ్య తిరుగుబాటు జరిగింది. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఒక్క రాష్ట్రం గెలిచినంత మాత్రాన సీఎం రేవంత్ రెడ్డి గేమ్ ఛేంజర్ అవుతారా?. తమిళనాడు, పుదుచ్చేరి, అస్సాంలో కూడా ప్రచారం చేశారు కదా? అక్కడ ఓడిపోయింది కదా?. ఏ సినిమా అయినా హిట్ అయితే ఐటమ్ సాంగ్ చేసినోళ్లు నావల్లే అనుకున్నట్లుంది. కేరళలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే సహా 40 మంది స్టార్ క్యాంపెయిన్ చేశారు. రాహుల్ గాంధీ పప్పు సుద్దేనా? రేవంత్ గేమ్ ఛేంజర్ అయితే... కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఏమైంది?. ఇంట్లో ఈగల మోత...బయట పల్లకీ మోత అన్నట్లుంది రేవంత్ రెడ్డి వ్యవహారం. తెలంగాణలో 6 గ్యారంటీల అమలుకు దిక్కులేదు కానీ ఇక్కడ ప్రజల సొమ్ము తీసుకుపోయి కేరళలో ఖర్చు చేస్తున్నారు. కేసీఆర్ కూడా గతంలో ఇట్లనే చేశారు. కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్ కు పడుతుంది. దేశంలో కాషాయ గాలీ వీస్తోంది. అసోం నుండి బెంగాల్ కు కాషాయ గాలి వీచింది. బెంగాల్ నుండి తెలంగాణకు కాషాయ గాలి వీచడం ఖాయం. తెలంగాణలో కాషాయ జెండా రెపరెపలాడటం ఖాయం. ఈనెల 10న మోదీ సభను విజయవంతం చేయండి. ఆపరేషన్ సింధూర్ తరువాత తొలిసారి తెలంగాణకు పీఎం వస్తున్నరు. ప్రతి ఒక్కరూ పరేడ్ మైదానానికి రావాలని కోరుతున్నా. కేరళ, తమిళనాడులో బీజేపీ ఓడిపోయినా ఓట్ల శాతం పెంచుకుంది. ప్రభుత్వ వ్యతిరేకతవల్లే ఓడిపోయామని మమత చెప్పడం హాస్యాస్పదం. అసోంలో కూడా బీజేపీ ప్రభుత్వం ఉంది కదా.. మరి ఎట్లా గెలిచింది. కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేయాలన్నది కేసీఆర్. అదే జరిగే హరీష్ రావు ఊరుకుంటారా?. ఇప్పటికే కూతురు బయటకొచ్చి పార్టీ పెట్టారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో మనుగడ ఉంటుందా? ఉండదా? అనేది ప్రశ్నార్థకమే. నేను రేవంత్ రెడ్డిని విమర్శించడం లేదని కేటీఆర్ చెప్పడం జోక్. కాందిశీకుల భూముల వ్యవహారంపై నాపై ఆరోపణలు చేస్తున్న కేటీఆర్ నిజంగా మనిషి పుట్టుక పుడితే.. ఆ ఆధారాలను బయటపెట్టాలి. 48 గంటలు టైమిస్తున్నా... ఆ వ్యవహారాన్ని బయటపెట్టాలి. లేకపోతే చీమకంటే హీనమైన బతుకు కేటీఆర్ ది అని ఊరూవాడా ప్రచారం చేస్తా. కేటీఆర్ బతుకే తుచ్ఛం. కేటీఆర్ కు దమ్ముంటే... ఇద్దరి ఆస్తిపాస్తులపై విచారణకు సిద్ధమా?. కాందిశీకుల భూముల వ్యవహారంలో నేను అవినీతికి పాల్పడ్డట్లు నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా. లేనిపక్షంలో కేటీఆర్ బతుకును బజారుకీడుస్తా. డ్రగ్స్ తీసుకుని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారేమో. కేటీఆర్...ఫాల్తు రాజకీయాలు మానుకో. పక్కా ఆధారాలుంటే బయటపెట్టు. నాపై ఆధారాలను చూపకపోతే నిన్ను కరీంనగర్ లో అడుగుపెట్టనీయం. రేవంత్, కేటీఆర్ ముమ్మాటికీ దోస్తులే. అందుకే డ్రగ్స్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లు, ఈఫార్ములా సహా అన్నీ స్కాంలను అటకెక్కించారు. మీ ఇద్దరి చీకటి దోస్తీ వ్యవహారాలను త్వరలో నేనే బయటపెడతా అని మంత్రి సంజయ్ పేర్కొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020